RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 155, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 15 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

## ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం



- కేంద్రం, రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకులు పరిపాలిస్తున్నారు
- కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తోంది
- మోదీ చొరవతోనే దివాలా తీసిన రాష్ట్రం గాడిన పడిందన్నారు.

: ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2030 నాటికి భారత్ ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆదివారం విశాఖపట్నంలో మిగతా.. 2లో

# కృష్ణా జలాల్లో 904 టీఎంసీలే లక్ష్యం

- నీటిపారుదలశాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- 23, 24, 25 తేదీల్లో ట్రిబ్యునల్ ముందు బలంగా తెలంగాణ వాదన వినిపించాలని న్యాయ నిపుణులకు సీఎం సూచన
- మంత్రి ఉత్తమ్‌తో కలిసి సమీక్ష
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, ఉమ్మడి ఏపీలో ఇచ్చిన జీవోలను ట్రిబ్యునల్ ముందుంచాలని ఆదేశం



హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటిని సాధించడమే లక్ష్యంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయ నిపుణులు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కృష్ణా జలాలపై ఈ నెల 23, 24, 25 తేదీల్లో బ్రిజేష్ ట్రిబ్యునల్ వద్ద వాదనలు వినిపించాల్సి ఉన్న నేపథ్యంలో మిగతా.. 2లో

## భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు..



26 మంది పౌరుల ప్రాణాల కంటే డబ్బే ఎక్కువ విలువైందా?

పహల్గాం దాడి తర్వాత పాక్‌తో మ్యాచ్ ఎలా ఆడుతారు

మతాన్ని అడిగి మరీ 26 మందిని దారుణంగా కాల్చి చంపారని గుర్తు చేశారు

: ఆసియా కప్‌లో భాగంగా ఆదివారం రాత్రి జరగనున్న భారత్ - పాకిస్థాన్ మ్యాచ్‌పై రాజకీయ, సామాజిక వివాదం ముదురుతోంది. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయక పౌరులు మరణించిన నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రతిపక్షాలు, మిగతా.. 2లో

## నిరసనల్లో మరణించిన ఆందోళనకారులకు అమరవీరుల హోదా.. నేపాల్ నూతన ప్రధాని



నేపాల్ కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సుశీల కర్కి

జెన్-జీ యువత ఉద్యమంతో కుప్పకూలిన ఓలీ ప్రభుత్వం

కేవలం ఆరు నెలలు మాత్రమే అధికారంలో ఉంటామని స్పష్టం

విధ్వంస ఘటనలపై విచారణ జరిపిస్తామని వెల్లడి

## యుద్ధాలు మా పని కాదు.. ట్రంప్‌కు గట్టిగా బదులిచ్చిన చైనా



చైనాపై 100 శాతం టారిఫ్ విధించాలని ట్రంప్ ప్రతిపాదన

అమెరికా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన చైనా

ఆంక్షలతో సమస్యలు మరింత జటిలమవుతాయన్న విదేశాంగ మంత్రి

శాంతి చర్చలకే తాము కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ

యుద్ధాలను ప్రోత్సహించడం తమ విధానం కాదన్న వాంగ్ యీ

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఆపడం కేంద్రం చేతుల్లో ఉన్నా వారు ఆ పని చేయలేదు: మనోజ్ తివారీ



భారత్-పాక్ మ్యాచ్‌పై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తీవ్ర అసంతృప్తి

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత క్రికెట్ ఆడటం బాధాకరమన్న తివారీ

ఆసియా కప్‌ను పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు సంచలన ప్రకటన

ఏ జట్టుకూ కాకుండా, అమర సైనికుల కుటుంబాలకే నా మద్దతు అని స్పష్టం

## ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ ప్రయోజనం: నిర్మలా సీతారామన్

- ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ భాగమైందన్న నిర్మలా సీతారామన్
- ఉదయం టీ నుంచి రాత్రి భోజనం వరకు ప్రతిచోటా దాని ప్రభావం
- 12% శ్లాబులోని 99 శాతం వస్తువులు ఇప్పుడు 5% పరిధిలోకి
- పారదర్శక విధానాలతో 1.5 కోట్లకు పెరిగిన పన్ను చెల్లింపుదారులు
- రూ. 22.08 లక్షల కోట్లకు చేరిన జీఎస్టీ వసూళ్లు
- రాష్ట్ర మంత్రుల భాగస్వామ్యంతోనే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు



ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఉదయం తాగే టీ నుంచి రాత్రి తినే మిగతా.. 2లో

## మంత్రి నారా లోకేశ్ పుత్రోత్సాహం... లండన్ లో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' పురస్కారం అందుకున్న దేవాన్ష్

చదరంగంలో దూసుకుపోతున్న నారా దేవాన్ష్

'ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్'గా ప్రపంచ రికార్డుకు అరుదైన గుర్తింపు

కుమారుడి అవార్డు ప్రదానోత్సవానికి హాజరైన మంత్రి నారా లోకేశ్

దేవాన్ష్ ఘనత చూసి గర్వపడుతున్నానని లోకేశ్ వెల్లడి

పదేళ్ల వయసులోనే ఇప్పటికే మూడు ప్రపంచ రికార్డులు నెలకొల్పిన చిన్నారి

వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో ఘనంగా జరిగిన పురస్కార ప్రదానోత్సవం




అమరావతి :ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ (10) అంతర్జాతీయ వేదికపై అరుదైన ఘనత సాధించాడు. చదరంగంలో అద్భుత ప్రతిభ కనబరిచి నెలకొల్పిన ప్రపంచ రికార్డుకు గాను, లండన్‌లోని చారిత్రాత్మక వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో మిగతా.. 2లో

## శ్రీవారి భక్తులకు టీటీడీ ప్రత్యేక విజ్ఞప్తి దర్శనం, సేవలపై తాజా నిర్ణయంతో..!!



- సెప్టెంబర్ 15న వీఐపీ బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరించటం లేదని టీటీడీ స్పష్టం
- తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేది వరకు
- కాగా, సెప్టెంబర్ 16న తిరుమల ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది.

అమరావతి :: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. దర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ చర్యలు చేపట్టింది.కాగా, సెప్టెంబర్ 16న తిరుమల ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఈ కారణంగా అష్టదళ పాదపద్మారాధన, మిగతా.. 2లో

# నన్ను తిట్టినా భరిస్తాను... కానీ...!

'పాటలు పాడేవారికి, డ్యాన్సులు చేసేవారికా మోదీ భారతరత్న ఇచ్చేది?'



2లో

అసోం పర్యటనలో కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని

భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపణ

దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన

మెడికల్ కాలేజీ, రింగ్ రోడ్డు, వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం

నుమాలిగఢ్‌లో బయో-ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న మోదీ

ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయి లో విరుచుకు పడ్డారు. తనపై, తన తల్లి హీరాబెన్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను శివ భక్తుణ్ని.. కాంగ్రెస్ విమర్శల విషాన్ని హరించేస్తా'అని స్పష్టం చేశారు.

## చిరుద్యోగులకూ నో వర్క్ నోపే.. కానీ ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించొద్దు?: అయ్యన్న పాత్రుడు



అసెంబ్లీకి రాకున్నా కొంతమంది జీతం తీసుకుంటున్నారన్న ఏపీ స్పీకర్

ఏడాదిలో అసెంబ్లీ సమావేశాలు జరిగేది కేవలం 45 రోజులే..

ఆ కొద్దిరోజులూ హాజరుకాకుంటే ఎలాగని ప్రశ్నించిన అయ్యన్న

అమరావతి : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజలు తమను ఎన్నుకున్నారనే విషయాన్ని కొందరు ప్రజాప్రతినిధులు విస్మరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు.

## నిరసనల్లో మరణించిన ఆందోళనకారులకు అమరవీరుల హోదా.. నేపాల్ నూతన ప్రధాని

జెన్-జీ (జడ్) యువత చేపట్టిన భారీ ఆందోళనల కారణంగా కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం కుప్పకూలిన కొన్ని రోజులకే ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కి తాజాగా కీలక ప్రకటనలు చేశారు. తమ ప్రభుత్వం కేవలం ఆరు నెలల పాటే అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సుశీల కర్కి మాట్లాడుతూ "నేను గానీ, నా బృందం గానీ అధికారాన్ని రుచి చూడటానికి ఇక్కడికి రాలేదు. ప్రజలకు సేవ చేయడానికే బాధ్యతలు చేపట్టాం. ఆరు నెలలకు మించి ఒక్క రోజు కూడా అధికారంలో కొనసాగం. కొత్తగా ఎన్నికయ్యే పార్లమెంటుకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తాం" అని తెలిపారు. దేశ పునర్నిర్మాణానికి ప్రజలందరి సహకారం అవసరమని, వారి మద్దతు లేకుండా తాము విజయం సాధించలేమని అన్నారు. ఇటీవల జరిగిన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అధికారికంగా 'అమరవీరులు'గా గుర్తిస్తామని కర్కి హామీ ఇచ్చారు. ఇది ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రభుత్వం ఇస్తున్న గౌరవంగా భావిస్తున్నారు. అదే సమయంలో నిరసనల సందర్భంగా జరిగిన విధ్వంసకర ఘటనలపై విచారణ జరిపిస్తామని ఆమె స్పష్టం చేశారు. అధికారం కోసం కాకుండా దేశాన్ని తిరిగి గాడిన పెట్టడానికే తాము వచ్చామని ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నేపాల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## యుద్ధాలు మా పని కాదు.. ట్రంప్‌కు గట్టిగా బదులిచ్చిన చైనా

తమ దేశంపై 50 నుంచి 100 శాతం టారిఫ్‌లు విధించాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనపై చైనా తీవ్రంగా స్పందించింది. యుద్ధాలు, ఆంక్షల ద్వారా సమస్యలను పరిష్కరించలేమని, అవి పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తాయని గట్టిగా బదులిచ్చింది. వివాదాస్పద అంశాల పరిష్కారానికి శాంతియుత చర్చలకే తాము కట్టుబడి ఉన్నామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పష్టం చేశారు. శనివారం స్లోవేనియా పర్యటనలో భాగంగా ఆ దేశ ఉప ప్రధాని తాన్యా ఫజోన్‌తో సమావేశం అనంతరం వాంగ్ యీ విలేకరులతో మాట్లాడారు. "చైనా ఎప్పుడూ యుద్ధాలలో పాల్గొనదు, వాటిని ప్రోత్సహించదు. చర్చల ద్వారా రాజకీయ పరిష్కారాలను ప్రోత్సహించడమే మా విధానం" అని అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ సమాజం గందరగోళం, ఘర్షణలతో నిండి ఉందని, ఈ సమయంలో బహుళపాక్షిక విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. చైనా, యూరప్‌లు ప్రత్యర్థులుగా కాకుండా మిత్రులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు, డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసే వరకు నాటో కూటమి చైనాపై 50 నుంచి 100 శాతం టారిఫ్‌లు విధించాలి. రష్యాపై చైనాకు బలమైన పట్టు ఉంది. ఈ భారీ సుంకాలు ఆ పట్టును విచ్ఛిన్నం చేస్తాయి. తద్వారా ఈ భయంకరమైన యుద్ధానికి ముగింపు పలకవచ్చు" అని ట్రంప్ పోస్ట్ చేశారు. గతంలో కూడా ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికాకు వ్యతిరేకంగా జిన్‌పింగ్ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. అయితే, ఆసక్తికరంగా, ఈ ఆరోపణలు చేసిన కొన్ని గంటలకే చైనా నాయకత్వంతో తన వ్యక్తిగత సంబంధాలు చాలా బాగున్నాయని చెప్పడం గమనార్హం.

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఆపడం కేంద్రం చేతుల్లో ఉన్నా వారు ఆ పని చేయలేదు: మనోజ్ తివారీ

ఆసియా కప్‌లో భాగంగా దుబాయ్‌లో ఆదివారం భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న క్రికెట్ మ్యాచ్‌పై భారత మాజీ క్రికెటర్, పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి మనోజ్ తివారీ తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌ను నిలిపివేసే అవకాశం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నప్పటికీ, వారు ఆ పని చేయలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇటీవల పహల్గామ్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీనికి ప్రతీకారంగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' చేపట్టిన ఉద్రిక్త పరిస్థితుల నడుమ పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటాన్ని ఆయన తప్పుబట్టారు. "ఈ మ్యాచ్ జరగడం అత్యంత దురదృష్టకరం. పుల్వామా నుంచి పహల్గామ్ వరకు ఎన్నో ఉగ్రదాడులు జరిగాయి. ఈ దాడుల వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు. అయినా కూడా మనం వాళ్లతో మ్యాచ్ ఆడాల్సి వస్తోంది," అని తివారీ వాపోయారు. ఈ మ్యాచ్‌ను తాను వ్యక్తిగతంగా బహిష్కరిస్తున్నానని, అసలు ఆసియా కప్‌నే చూడనని ఆయన స్పష్టం చేశారు. "ఈ మ్యాచ్ ఆడటం ద్వారా ఏం సాధిస్తారు? ఒక ట్రోఫీ గెలవడం లేదా దేశానికి గర్వకారణంగా నిలవడం తప్ప మరేమీ రాదు. దేశానికి గర్వకారణంగా నిలిచేందుకు వేరే ఎన్నో టోర్నమెంట్లు ఉన్నాయి. వాళ్లతోనే ఆడాల్సిన అవసరం ఏముంది? 'రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు' అని ఎవరో అన్నారు, కానీ ఇప్పుడు రెండూ కలిసి ప్రవహిస్తున్నాయి. ఉగ్రదాడుల్లో తమ ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు ఇది చాలా బాధ కలిగిస్తుంది" అని ఆయన ఆవేదన చెందారు. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, అంతర్జాతీయ, బహుళ దేశాల టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో ఆడవచ్చని, కానీ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడరాదని ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ మ్యాచ్‌ను ఆపే అధికారం కేంద్రానికి ఉందని ఆయన అన్నారు. "ఈరోజు నేను ఏ జట్టుకూ మద్దతు ఇవ్వను. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు, ఉగ్రదాడుల్లో మరణించిన పౌరుల కుటుంబాలకు నా మద్దతు ఉంటుంది" అని మనోజ్ తివారీ స్పష్టం చేశారు.

## ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ ప్రయోజనం: నిర్మలా సీతారామన్

మొదటి పేజి తరువాయి

భోజనం వరకు ప్రతి వస్తువుపై జీఎస్టీ సంస్కరణల సానుకూల ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. ఈ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. గతంలో 12 శాతం పన్ను శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని, తద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ఉపశమనం కలుగుతోందని అన్నారు. ఇన్ పుట్ ఖర్చులు తగ్గడంతో ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి, అంతిమంగా వినియోగదారులకు ధరల భారం తగ్గుతుందని ఆమె విశ్లేషించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శక, సులభతరమైన పన్నుల విధానాల వల్లే గత ఎనిమిదేళ్లలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని ఆమె గణాంకాలతో సహా వివరించారు. పన్ను వర్గీకరణలను మరింత స్పష్టంగా, సులభంగా మార్చడం వల్ల వ్యాపారులకు ఎలాంటి గందరగోళం లేకుండా పోయిందని, ఈ సౌలభ్యం తయారీదారులు, పంపిణీదారులు సైతం పన్ను వ్యవస్థలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2018లో రూ. 7.18 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ పెరుగుదల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తోందన్నారు. తనపై కొందరు విమర్శలు చేస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడమే తన పని అని అంటున్నారని, కానీ తాము దేశం కోసం పనిచేస్తున్నామని ఆమె అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ప్రారంభం నుంచి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు భాగస్వాములుగా ఉన్నారని, అన్ని నిర్ణయాలు సమష్టిగానే తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు.ద

## మంత్రి నారా లోకేశ పుత్రోత్సాహం... లండన్ లో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' పురస్కారం అందుకున్న దేవాన్ష్

మొదటి పేజి తరువాయి



జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' పురస్కారాన్ని అందుకున్నాడు. ఈ కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ స్వయంగా హాజరై, కుమారుడి విజయాన్ని చూసి మురిసిపోయారు. వివరాల్లోకి వెళితే, గత ఏడాది జరిగిన 'చెక్ మేట్ మారథాన్' పోటీలో దేవాన్ష్ అసాధారణ ప్రతిభ కనబరిచాడు. ప్రఖ్యాత చెస్ గ్రాండ్‌మాస్టర్ లాస్లో పోల్గార్ రచించిన "5334 ప్రాబ్లమ్స్, కాంబినేషన్స్, అండ్ గేమ్స్" పుస్తకం నుంచి తీసుకున్న 175 క్లిష్టమైన చెక్‌మేట్ పజిల్స్‌ను అత్యంత వేగంగా పరిష్కరించి 'ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్'గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. సులభం నుంచి అత్యంత కఠినంగా మారే ఈ పజిల్స్‌ను పరిమిత సమయంలో పరిష్కరించడం ద్వారా దేవాన్ష్ తన వేగాన్ని, మేధాశక్తిని ప్రపంచానికి చాటాడు. ఈ అద్భుతమైన రికార్డును గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, తాజాగా దేవాన్ష్‌ను పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ఈ రోజు వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో దేవాన్ష్ ఈ గౌరవాన్ని అందుకోవడం నిజంగా చాలా ప్రత్యేకమైన సందర్భం. పదేళ్ల వయసులోనే ముందుచూపుతో ఆలోచించడం, ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండటం, ఆట పట్ల పూర్తి అంకితభావంతో ఉండటం అతని విజయాన్ని మరింత ప్రత్యేకం చేశాయి. ఒక తండ్రిగా, అతను గంటల తరబడి చేసిన సాధనను నేను కళ్లారా చూశాను. అతని కష్టానికి దక్కిన నిజమైన ప్రతిఫలం ఈ గుర్తింపు. మేమందరం అతని గురించి చాలా గర్వపడుతున్నాం" అని తెలిపారు. తల్లిదండ్రులు నారా బ్రాహ్మణి, నారా లోకేశ్ ల ప్రోత్సాహం, కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి మార్గదర్శకత్వంలో దేవాన్ష్ నెలల తరబడి ఏకాగ్రతతో సాధన చేసి ఈ ఘనతను సాధించాడు. ఈ రికార్డుతో పాటు, గతంలో మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా దేవాన్ష్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఏడు డిస్కుల 'టవర్ ఆఫ్ హనోయి' పజిల్‌ను కేవలం 1 నిమిషం 43 సెకన్లలో పూర్తి చేయడం, అలాగే 9 చెస్ బోర్డులను 32 పావులతో కేవలం 5 నిమిషాల్లో సరిగ్గా అమర్చడం ద్వారా కూడా రికార్డులు నెలకొల్పాడు. దేవాన్ష్ విజయం అతని కుటుంబానికే కాకుండా, ప్రపంచ చెస్ రంగంలో ఎదుగుతున్న భారత కీర్తికి నిదర్శనంగా నిలిచింది.

# నన్ను తిట్టినా భరిస్తాను... కానీ...!

మొదటి పేజి తరువాయి



ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ అసోంలో దరంగ్ జిల్లాలో ఆదివారం వేలకోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది. నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని.. విమర్శల విషాన్ని హరించేస్తా. కానీ దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు. నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను. అందుకే వాళ్లే నా యజమానులు, నా దేవతలు, నా రిమోట్ కంట్రోల్. నాకు వేరే రిమోట్ కంట్రోల్ లేదు' అని స్పష్టం చేశారు. ఇటీవల రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మోదీని, మోదీ తల్లిని కొందరు దూషించినట్లుగా ఓ వీడియోను విడుదల చేసింది. ఆ సమయంలో ఆ వీడియోపై ..మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగడం సరైందికాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా బీహార్ కాంగ్రెస్ విభాగం సోషల్ మీడియాలో ఓ ఏఐ వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోను మోదీ, తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి ఉండటం తీవ్ర దుమారం రేగింది. కాంగ్రెస్ తనని వ్యక్తిగత హననం చేయడంపై ఇవాళ అస్సాంలో మోదీ స్పందించారు. ప్రముఖ గాయకుడు, భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని, ఈశాన్య రాష్ట్రాల ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటించిన రోజు, 'పాటలు పాడేవారికి, డ్యాన్సులు చేసేవారికా మోదీ భారతరత్న ఇచ్చేది?' అని నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి" అని తెలిపారు. తనను ఎవరైనా దూషించినా తాను శివుడిలా విషాన్ని దిగమింగుతానని, కానీ ఈశాన్య ప్రజలు ఆరాధించే వ్యక్తిని అవమానిస్తే మాత్రం సహించలేనని ఆయన భావోద్వేగంగా అన్నారు. అంతకుముందు, మంగళ్‌దోయ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కొత్త మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, జీఎన్ఎం స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు గువాహటిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఉద్దేశించిన రింగ్ రోడ్డు ప్రాజెక్టు, బ్రహ్మపుత్ర నదిపై నిర్మించనున్న కురువ-నారెంగి వంతెన పనులను కూడా ప్రారంభించారు. భూపేన్ హజారికా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు శనివారమే అసోంకు వచ్చినట్లు ప్రధాని గుర్తుచేశారు. ఈ పర్యటనలో భాగంగా, గోలాఘాట్ జిల్లాలోని నుమాలిగఢ్‌లో ఏర్పాటు చేసిన బయో-ఇథనాల్ ప్లాంట్‌ను కూడా ఆయన ప్రారంభించనున్నారు. అలాగే, నుమాలిగఢ్ రిఫైనరీ లిమిటెడ్‌లో పాలీప్రొఫైలిన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

# కృష్ణా జలాల్లో 904 టీఎంసీలే లక్ష్యం

మొదటి పేజి తరువాయి



సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ ఎస్‌కే వోహ్రా, ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా, కార్యదర్శి పీజీ పాటిల్, చీఫ్ ఇంజనీర్లతో సమీక్షించి, వారికి దిశానిర్దేశం చేశారు.కృష్ణానదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కూడా వదులుకునేది లేదని సీఎం చెప్పారు. న్యాయ నిపుణులకు అవసరమైన ఆధారాలన్నీ ఇవ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంటన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్‌కు అందించాలని తెలిపారు.

గత ప్రభుత్వంలో అన్యాయం...

గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాను సాధించకపోగా, ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందనే చర్చ ఈ సమీక్షలో వచ్చింది. అప్పటి సీఎం కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్‌ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎం రేవంత్‌కు ఈ సందర్భంగా వివరించారు. గడిచిన పదేళ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటాను సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు.కృష్ణానదిపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతోపాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

ఏపీ అక్రమంగా నీటిని తరలించిన విషయంపై ...

ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్‌ముందుకు తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌స్కీమ్‌ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందన్నారు. ఎక్కడ పడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతోపాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్‌కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టులు మూతపడే ప్రమాదం ముంచుకొచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందని తెలిపారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వినిపించాలని సీఎం ఆదేశించారు.

తెలంగాణకు అన్ని అర్హతలు....

కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఇప్పటి వరకు తెలంగాణలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లనే కృష్ణా జలాశయాలను రాష్ట్రం వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరఫున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం చెప్పారు.

## ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజి తరువాయి

నిర్వహించిన సారథ్యం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీని అభివృద్ధి చేస్తూ.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకులు పరిపాలిస్తున్నారని, రాష్ట్రంలో బీజేపీని భౌగోళికంగా విస్తరించేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. బీజేపీ అభివృద్ధిని కాంక్షించే పార్టీ అన్నారు. వెంటిలేటర్ పై ఉన్న ఆంధ్రప్రదేశ్ ను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని మోదీ ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తోందని, ఇప్పటి వరకూ 10 కేంద్ర సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. మోదీ చొరవతోనే దివాలా తీసిన రాష్ట్రం గాడిన పడిందన్నారు. బీజేపీ జెండా, అజెండా ప్రజల్లో మమేకం కావాలని మంత్రిసత్యకుమార్ పిలుపునిచ్చారు. కాగా.. సారథ్యం సభకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవ్వగా.. బీజేపీ నేత మాధవ్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అరకు కాఫీ, ఏటికొప్పాక బొమ్మలు, పొందూరు ఖాదీ కళాకృతులు, ఇతర స్టాల్స్ ను నడ్డా సందర్శించారు. సారథ్యం టేబుల్ బుక్ ను జేపీ నడ్డా విడుదల చేయగా, ఆయన్ను మాధవ్ గజమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## శ్రీవారి భక్తులకు టీటీడీ ప్రత్యేక విజ్ఞప్తి దర్శనం, సేవలపై తాజా నిర్ణయంతో..!!

మొదటి పేజి తరువాయి

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా సెప్టెంబర్ 15న వీఐపీ బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరించటం లేదని టీటీడీ స్పష్టం చేసింది. 16వ తేదీన టీటీడీ పాలక మండలి సమావేశం జరగనుంది. దీంతో, భక్తులకు టీడీపీ కీలక సూచనలు చేసింది.

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేది వరకు జరగనున్న నేపథ్యంలో సెప్టెంబర్ 16న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. తమిళంలో, కోయిల్ అంటే 'పవిత్ర పుణ్యక్షేత్రం', ఆళ్వార్ అంటే "భక్తుడు", తిరు అంటే "శ్రేష్ఠ%శీ%", మంజనం అంటే "స్నానం". కోయిల్ ఆల్వార్ తిరుమంజనం అంటే గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని భక్తులు శుద్ధి చేసే కార్యక్రమం అని అర్థం. ఈ శుద్ధి జరుగుతున్న సమయంలో శ్రీవారి ప్రధాన మూర్తిని ఒక తెల్లని వస్త్రంతో కప్పి ఉంచుతారు. అన్ని దేవతా మూర్తులను మరియు ఇతర వస్తువులను గర్భగుడి నుండి బయటికి తెచ్చి, కర్పూరం, గంధం, కుంకుమ, పసుపు, కిచ్చిలి గడ్డ మొదలైన వాటితో కూడిన "పరిమళం" అనే సుగంధ మిశ్రమంతో శుభ్రం చేస్తారు.

ప్రత్యేక పూజలు : ఈ మొత్తం కార్యాచరణ ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు ఒక మహా యజ్ఞం లా జరుగుతుంది. తర్వాత ప్రధాన దేవతపై ఉన్న వస్త్రాన్ని తొలగించి, లోపల ఇతర పరివార దేవతలు, దీపం మరియు పూజ వస్తువులను మరల లోనికి తీసుకొస్తారు .

అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పిస్తారు. ఈ యావత్ కార్యక్రమం ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించబడుతుంది. కాగా సంవత్సరానికి నాలుగు సార్లు ఈ వైదిక కార్యక్రమం నిర్వహిస్తారు. ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి మరియు వార్షిక బ్రహ్మోత్సవాలు ముందు వచ్చే మంగళవారం నాడు ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ. దీంతో, టీటీడీ సెప్టెంబర్ 16న వీఐపీ బ్రేక్ దర్శనాలను (ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా) రద్దు చేసింది.

భక్తులకు సూచన :

దీంతో, సెప్టెంబర్ 15న ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించరని టీటీడీ వెల్లడించింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేసింది. తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వాహన సేవలు ఉంటాయి. బ్రహ్మోత్సవాల వేళ పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని టీటీడీ అంచనా వేస్తోంది. ఇందు కోసం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. గరుడ వాహన సేవ నాడు కొండ పైకి ఘాట్ రోడ్ ద్వారా నిలిపి వేయాలని నిర్ణయం తీసుకున్నారు.

## భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి

బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా ఈ అంశంపై ఏఐఎంఐఎం చీఫ్, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఓ మీడియా సంస్థతో ఒవైసీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి తర్వాత పాక్‌తో మ్యాచ్ ఎలా ఆడుతారని ప్రశ్నించారు. మతాన్ని అడిగి మరీ 26 మందిని దారుణంగా కాల్చి చంపారని గుర్తు చేశారు.. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని చెప్పిన మోడీ మాటలను గుర్తు చేశారు.. క్రికెట్ మ్యాచ్ ఎలా జరుగుతుందో చెప్పాలని నిలదీశారు. 26 మంది పౌరుల ప్రాణాల కంటే డబ్బే ఎక్కువ విలువైందా? అని ప్రశ్నించారు. దీనికి కేంద్రంలోని బీజేపీ సమాధానం చెప్పాలని.. పాకిస్థాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకున్నప్పుడు.. నీటి ఒప్పందాలు కూడా రద్దు చేసుకున్నప్పుడు మ్యాచ్ మాత్రం ఎందుకు ఆడుతున్నారన్నారు. పహల్గాం బాధితులకు మోడీ ఏం సమాధానం చెబుతారు? అని అడిగారు. మరోవైపు.. ఇటీవల వరల్డ్ లెజెండ్స్? ఛాంపియన్?షిప్ టోర్నమెంట్?లో టీమ్‌ఇండియా లెజెండ్స్ పాకిస్థాన్‌తో రెండుసార్లు మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేశారు. దీంతో టీమ్‌ఇండియా టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే ఆసియా కప్‌లోనూ పాక్‌తో మ్యాచ్‌ను టీమ్‌ఇండియా బాయ్‌కాట్ చేస్తుందని అనుకున్నారంతా. కానీ వరల్డ్ లెజెండ్స్? ఛాంపియన్?షిప్ అనేది ఓ ప్రైవేటు ఈవెంట్, ఆసియా కప్ మాత్రం అలా కాదు. దీనిని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తుంది. దీంతో ఆసియా క్రికెట్ కౌన్సిల్ జూలైలో షెడ్యూల్ ప్రకటించేసింది. అయితే ఐసీసీ, ఏసీసీ నిబంధనల మేరకే పాక్‌తో భారత్ ఆడుతుందని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. మల్టీనేషనల్ టోర్నీల్లో ఆడినప్పటికీ, ద్వైపాక్షిక సిరీస్‌లో నిషేధం కొనసాగుతుందని చెప్పింది.

## చిరుద్యోగులకూ నో వర్క్ నోపే.. కానీ ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించొద్దు?

మొదటి పేజి తరువాయి



అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల సమస్యలపై చర్చించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యేలపై ఉందని చెప్పారు. అయితే, కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీకి హాజరుకావడంలేదని విమర్శించారు. అసెంబ్లీకి డుమ్మా కొట్టినా నెలనెలా జీతం మాత్రం తీసుకుంటున్నారని విమర్శించారు. ఈ మేరకు తిరుపతిలో ఆదివారం నిర్వహించిన జాతీయ మహిళా సాధికారిత సదస్సులో అయ్యన్న పాత్రుడు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ.. 'ఏడాదిలో అసెంబ్లీ సమావేశాలు జరిగేది కేవలం 45 రోజులు మాత్రమే.. ఆ కొద్ది రోజులు కూడా అసెంబ్లీకి రాకపోతే ఎలా? ఉద్యోగులు విధులకు హాజరు కాకుంటే జీతంలో కోత పెడతారు. చిరుద్యోగులకు సైతం 'నో వర్క్ - నో పే' విధానం అమలుచేస్తున్నారు. కానీ, కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీకి హాజరు కాకున్నా పూర్తి జీతం తీసుకుంటున్నారు. ఈ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై లోక్‌సభ స్పీకర్ మార్గదర్శకాలు ఇవ్వాలి" అని ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కోరారు.

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ లతో

# ఎమ్మెల్యే మట్ట రాగమయి





నేటి శుభోదయ దినపత్రిక, సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 14.: సత్తుపల్లి పట్టణంలో కళాభారతి ఫంక్షన్ హాల్ నందు సత్తుపల్లి డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర కమ్యూనిస్టుదే : సిపిఐ రాష్ట్ర నేత భాగం





కొణిజర్ల, నేటి శుభోదయ ::: భూమికోసం భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా వేలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేసిన ఘనత , చరిత్ర కమ్యూనిస్టు యోధులదే అని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా , కొణిజర్ల మండలం తనికెళ్ల, కొణిజర్ల గ్రామాలలో ఆదివారం సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అమరజీవులు సిపిఐ నాయకులు గడల సీతారామయ్య, దొండపాటి వెంకయ్య స్థూపాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, దొండపాటి రమేష్, పోటు కళావతి, జిల్లా సమితి సభ్యులు స్వర్ణ రమేష్, నాయకులు యాసవెంకటేశ్వర్లు, మునిగ కోటేశ్వరరావు, తోటపల్లి సీతారాములు, పెద్ద మల్ల రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సారాయి బెల్లం పట్టివేత

### నల్ల బెల్లం తరలిస్తే కఠిన చర్యలు

### ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యనాద్ చౌహాన్



రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు (నేటి శుభోదయ): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నల్ల బెల్లం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యనాద్ చౌహాన్ హెచ్చరించారు.దసరా పండుగను దృష్టిలో పెట్టుకుని ఆదివారం ఉదయం ఆమనగల్లు బస్టాండ్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించగా,హైదరాబాదు నుండి అక్రమంగా తెస్తిన 150 కిలోల నల్ల బెల్లం, ఆర్.ఎస్. బెల్లం ముద్దలు, విప్ప పువ్వులతో అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళ ఎల్లమ్మను పట్టుకుని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దసరా పండుగ సందర్భంగా ఎవరైనా సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని,ఫంక్షన్ హాల్స్, ఫామ్‌హౌస్‌లలో మద్యం సేవించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బాలరాజ్, సిబ్బంది సురేష్, శ్రీను, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను ఎప్పటికీ జరుపబోం

### ప్రముఖ హిందూ ముస్లిం క్రైస్తవ మతాధికారుల పునరుద్ఘాటన




ఖమ్మం , నేటి శుభోదయ ::: పవిత్ర స్థలాలైన దేవాలయాలు మసీదు, చర్చిలలో గాని మరే ఇతర పవిత్ర స్థలాలలో గాని బాల్యవివాహాలు చేయబోమని ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పునరుద్ఘాటించారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో వారాంతపు అవగాహన కార్యక్రమాలు ఖమ్మంలోని ప్రముఖ దేవాలయాలలో చర్చిలలో, మసీదులలో ఆధ్యాత్మిక గురువుల ప్రతిజ్ఞ, అవగాహన సందేశ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది . అందులో భాగంగా ఆదివారం వైరా రోడ్ నందు గల ప్రముఖ చర్చి నందు ఫాదర్ సురేష్ సారథ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ బాల్య వివాహం నేరమని ఇది పిల్లల ఆరోగ్యం విద్య, రక్షణ లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 2024 లో అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత కూడా మైనర్ బాలికతో వివాహం లైంగిక అత్యాచారం కి ఎందుకు వస్తుంది అని నిర్దేశించిందని గుర్తు చేశారు. భారతదేశంలో ప్రతి నిమిషానికి మూడు బాల్య వివాహాలు జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. తమ సంస్థ ద్వారా 75,500 ఒక బాల్య వివాహాలు నిలిపివేశామని నాలుగు కోట్ల 90 లక్షల మంది బాలివివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారని తెలిపారు. బాల్యవివాహ ముక్తభారత్ ఉద్యమంలో భాగంగా ఈ వారాంతం అన్ని ప్రముఖ దేవాలయాలు చర్చిలు, మసీదులలో మత గురువుల యొక్క సమక్షంలో అందరూ బాల్యవివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారని తెలిపారు. 2030 కల్లా బాల్య వివాహం లేని ఖమ్మం జిల్లాను భారతదేశాన్ని నిర్మిద్దామని విశ్వసించారు. వివిధ మతాధికారులు మాట్లాడుతూ ఏ మతం కూడా బాలివివాహాన్ని ప్రోత్సహించదని పిల్లలను దైవ సమానులుగా చూడాలని బోధిస్తుందని ఉపదేశించారు. పవిత్రమైన మతవిశ్వాసాన్ని ధర్మ సంరక్షకులుగా పిల్లలను రక్షించాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తురగాలని బోధించారు. బాల్య వివాహాలను అంతం చేయడం అంటే బాలికలను రక్షించడమే కాదు భారతదేశ భవిష్యత్తును కూడా రక్షించడమని వారు నొక్కి వక్కాణించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఎనిమిది సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, సభ్యులు రాందాస్, భాస్కర్, రవీంద్ర, రవిచంద్ర లు పాల్గొన్నారు.









## జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు. ఉదయం సెషన్ లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఓ ఏ. శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు.



# రాజ్యాంగం అమలు కాకుంటే ప్రజలు తిరగబడతారు

### పొరుగు దేశాలు నేర్పే పాఠం ఇదే

### రాజ్యాంగం గొప్పదైతెనే చాలదు,

### ప్రజల సంతృప్తి కీలకం

### స్టడీ సర్కిల్ లో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: రాజ్యాంగం బాగుండడమే కాదు దాని అమలు కూడా కీలకమని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలకుల పోకడలు ఉంటే తిరుగుబాటు తప్పదని పొరుగుదేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్ లలో జరుగుతున్న సంఘటనలు పాఠం నేర్పుతున్నాయని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ అధ్యయనం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం మంచిదైతే సరిపోదని అమలు కూడా ముఖ్యమని పొరుగు దేశాల అనుభవం తెలుపుతోందన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని గుర్తిస్తూనే ప్రజలు ఎందుకు తిరుగుబాట్లు చేస్తారో పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పత్తి, పంపిణీ, వినిమయం సందర్భంగా ప్రజల మధ్య సంబంధాలు, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి పాలకులు ప్రయత్నాలు చేయకపోతే ఏ దేశంలోనైనా తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు. భారత దేశంలో కార్పొరేటీకరణ, మతోన్మాదం, ప్రశ్నించే శక్తులపై నిర్బంధం, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం పరచడం వంటి రాజ్యాంగ విరుద్ధ ప్రయత్నాలు ముదిరితే దేశ మనుగడ ప్రమాదమేనన్నారు. ప్రకృతి వనరుల సద్వినియోగం, ప్రజల జీవన ప్రమాణాలు, శాస్త్రీయ దృక్పథంతో ఉత్పత్తి, పంపిణీ, వినిమయం జరగాలన్నారు. అవసరం కోసం ఉత్పత్తి, లాభం కోసం ఉత్పత్తి అనేది సమాజంలో అనేక అంశాలతో పాటు రాజ్యాంగంలో జరగాల్సిన సవరణలు ఏమిటన్నది కూడా సూచిస్తుందన్నారు. ప్రజలు చైతన్యం పెంచుకోకపోతే కార్పోరేట్, మతోన్మాద శక్తులు ఉన్న రాజ్యాంగ విలువలను కూడా ధ్వంసం చేస్తాయన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం, ఉత్పత్తి సంబంధాలు సక్రమంగా ఉండేలా సవరణలు చేసుకోవడం రెండూ కీలకమేనని తెలిపారు. ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, బూర్గుల అప్ప చారి, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళి, జొన్నలగడ్డ సునీత, బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, బొప్పాల అజయ్ కుమార్, బొప్పాల రమేష్, చలమల అజయ్, కుక్కల కోటేశ్వరరావు, కౌసాని సూర్య ప్రకాష్ రావు, పి స్వామి, ఎం విష్ణువర్ధన్, తేనె వెంకటేశ్వర్లు, నిమ్మల రామారావు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, చింతలచెరువు పాపారావు, నల్లగొర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'మన సంస్కృతి... సంప్రదాయాలను పరిరక్షించుకోవలసిన అవసరం ప్రతి భారతీయుడు పైన ఉన్నది..'

### విశ్వహిందూ ధర్మపరిరక్షణ 'రామసేన' అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు

### కోరుకొండ మండలం దోసకాయలపల్లి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న 'కంబాల'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయల పల్లి గ్రామంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, కొత్తపేట వీధిలోని రామ శ్రీ లక్ష్మీ గణపతి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత కమిటీ సభ్యులు, యువత, కంబాల శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికి, పూలమాలలు, శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేశారు. స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ



సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరు ఆచరిస్తూ, వాటిని పరిరక్షించుకోవాలన్నారు. దోసకాయల పల్లి ప్రజలకు ఏ అవసరం వచ్చిన సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. దసరా మహోత్సవాలకు దోసకాయలపల్లిలో మహిళలకు పట్టు చీరల పంపిణీ చేస్తానని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా కష్టాల ఉన్న తోటి వారికి మన వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పసల గణేష్, దేశాల నరేష్, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, పనగటి రాంబాబు, పలకశెట్టి శ్రీను, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, అంబటి శ్రీను, కమిటీ సభ్యులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు కలెక్టర్లుగా భార్యాభర్తలు



అమరావతి, నేటి శుభోదయ ::: ఇది చాలా అరుదైన దృశ్యం. బహుశా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇలాంటి దృశ్యం ఎప్పుడూ కనిపించలేదేమో...? సాధారంగా ఐఏఎస్‌కు ఎంపిక కావడమే ఒక గొప్ప. ఐఏఎస్ సాధించడానికి ఎంతో మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలం అవుతారు. చాలా కొద్ది మంది మాత్రమే సక్సెస్ అవుతారు. అలా విజయం సాధించిన వారికి కలెక్టర్‌గా పనిచేసే అవకాశం రావడం. వారి జీవితంలో మరిచిపోలేని రోజు. ఒక జిల్లాకు కలెక్టర్‌గా పనిచేయడం ఐఏఎస్ సాధించిన వారికో గొప్పగౌరవం. అయితే ఇప్పుడు ఇలా ఐఏఎస్ సాధించి వివిధ హోదాలో పనిచేసిన ఇద్దరు ఐఏఎస్ భార్యాభర్తలు, ఒకే రోజు ఇద్దరూ కలెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేయడం మరింత అరుదైన దృశ్యమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కానీ, ఇటువంటి దృశ్యాలు ఎప్పుడూ కానరాలేదు. భార్యాభర్తలు ఐఏఎస్‌లు అయి కలెక్టర్లుగా కొందరు పనిచేసి ఉండవచ్చు. కానీ, ఒకే రోజు భార్యాభర్తలు ఇద్దరూ వేర్వేరు జిల్లాలకు కలెక్టర్లుగా పదవీస్వీకారం చేయడం మాత్రం చాలా అరుదైన సంఘటనే. అటువంటి సంఘటనే ఈరోజు జరిగింది. నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా హిమాన్ష్‌శుక్లా పదవీబాధ్యతలు చేపట్టగా ఆయన సతీమణి కృతికాశుక్లా ఈరోజే పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇద్దరూ ఒకే రోజు కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టడం వారి కుటుంబంతోపాటు, బంధువులను స్నేహితులతో 2013 బ్యాచ్‌కు చెందిన ఈ భార్యాభర్తలు ఒకరు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు కాగా మరొకరు హర్యానాకు చెందిన వారు. వీరు రాష్ట్రంలో జాయింట్ కలెక్టర్లుగా, కలెక్లర్లుగా, హెచ్ఒడిలుగా, ఇంకా ఇతర శాఖలకు అధిపతులుగా పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లుగా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించడంతో వీరిద్దరికీ ఒకేసారి కలెక్టర్లుగా పనిచేసే అరుదైన అవకాశం లభించింది. తమకు వచ్చిన అవకాశంతో పేదలకు సేవచేస్తామని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమపై పెట్టిన బాధ్యతలకు న్యాయం చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా రాజకీయంగా సున్నితమైన నెల్లూరు జిల్లాలో హిమాన్ష్ శుక్లా పని కత్తిమీద సాములాంటిదే. అయితే, వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ఇక్కడ కూడా విజయవంతం అవుతాడనడంలో ఎటువంటి సందేహం లేదు. ఫ్యాక్షన్ రాజకీయాలకు నిలయమైన పల్నాడు జిల్లాలో ఆయన భార్య కృతికాశుక్లాకు పలు ఛాలెంజ్‌లు ఎదురుకానున్నాయి. జిల్లా మొత్తం టిడిపి ఎమ్మెల్యేలే ఉన్న ఈ జిల్లాలో కలెక్టర్‌గా పనిచేయడం సవాల్‌తో కూడుకున్నదే. ఏది ఏమైనా దంపతులు ఇద్దరూ ఒకేసారి కలెక్టర్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వైనం. మీడియాలో హైలెట్ అవుతోంది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల

### టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి

### టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పోలేపల్లి లో గల రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశంను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు హోంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్డ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహాకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.



ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్బీఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణ ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ , టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు, వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, పిఆర్ టి యు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం బిజెపి పార్టీ మండల కార్యశాల

## మణికొండ కురుమ సంఘం నూతన కార్యవర్గ సమావేశం బీరప్ప సదనంలో

### కురుమ సంఘం అధ్యక్షులు చిలుకూరి బీరప్ప.



రాజేంద్రనగర్,సెప్టెంబర్14(నేటిశుభోదయ): 1336లో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించిన హరిహర రాయలు,బుక్క రాయలు కురుబ,కురుమ కులానికి చెందిన మనము ఎంతో ఘనకీర్తి దానిని కాపాడందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మణికొండ కురుమ సంఘం అధ్యక్షులు చిలుకూరి బీరప్ప తెలిపారు.ఆదివారం మణికొండ కురుమ సంఘం నూతన కార్యవర్గ సమావేశం బీరప్ప సదనంలో నిర్వహించారు.ఈ సమావేశం కురుమ సంఘం అధ్యక్షులు చిలుకూరి బీరప్ప అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యాంశాలు శ్రీశ్రీ బీరప్ప మల్లన్న స్వామి ఆలయం అభివృద్ధి గురించి చర్చించారు.బీరప్ప సదనం,కురుమ సంఘం భవనం అభివృద్ధి గురించి చర్చించడం జరిగిందిన్నారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం చైర్మన్ జైహింద్ రావు,కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి గణేష్,కమిటీ సభ్యులు మల్లేష్,యాదయ్య,శ్రీరాములు (పెద్ద),బాబు,ముత్యాలు, శ్రీరాములు (చిన్న),లక్ష్మయ్య,ఆంజనేయులు, శంకర్, కృష్ణ,జె.సిద్ధప్ప, రాజు,అజయ్,లక్ష్మణ్,శివకుమార్, శ్రీనివాస్,మల్లేష్, బిక్షపతి,సదానంద్, కృష్ణ, హరికృష్ణ, రాఘవేందర్,శ్రావణ్,మహేందర్,శ్రీరాములు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణ పనుల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### జిల్లాలో పురోగతిలో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూ సేకరణ సమస్యలపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో



జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి రహదారికి ధాంసలాపురం వద్ద



ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్ కొరకు 6.22 ఎకరాల భూసేకరణ చేయాలన్నారు. ఇందులో 3.16 ఎకరాలకు ఇప్పటికే అవార్డ్ పాస్ చేసినట్లు, మిగతా 3.06 ఎకరాలకు భూసేకరణ కు చర్యలు వేగవంతం చేయాలన్నారు. మేజర్ బ్రిడ్జి, వియుపి లు ఈ నవంబర్ లోగా, ఆర్ఓబి డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. కొదుమూరు వద్ద 400 కెవి ఇహెచ్ టి షిఫ్టింగ్ పనులు రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమావేశమై పూర్తిచేయాలన్నారు నాగపూర్-అమరావతి ప్యాకేజి-1 మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ లోగా పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎన్ హెచ్ఏఐ పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోతుల సుజాత లొంగుబాటు

### మోడెం బాలకృష్ణ మృతితో మావోయిస్టు పార్టీ ముగింపు దశకు చేరుకున్నట్లేనా...?




హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: 2004లో పీపుల్స్ వార్ గ్రూప్, ఎంసీసీ కలిసి సీపీఐ (మావోయిస్ట్)గా ఏర్పడినప్పుడు సంస్థ కేంద్ర కమిటీలో 42మంది సభ్యులుండేవారు.ప్రభుత్వ డాక్యుమెంట్ల ప్రకారం ఇప్పుడు కేంద్రకమిటీలో 13మంది మాత్రమే మిగిలి ఉన్నారు.ఈ ఒక్క సంవత్సరం లోనే కేంద్ర కమిటీ సభ్యులు ఆరుగురు పోలీస్ కాల్పుల్లో చనిపోయారు.రామచంద్రారెడ్డి అలియాస్ చలపతి జనవరిలో, పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న మేలో, పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు మేలో, సుధాకర్, గాజర్ల రవి అలియాస్ ఉదయ్ జూన్లో పోలీస్ కాల్పుల్లో మరణించారు. మోడెం బాలకృష్ణ మృతితో ఈ ఏడాది చనిపోయిన వారి సంఖ్య ఆరుకు చేరింది. సెంట్రల్ కమిటీలో ఇప్పుడు మిగిలిఉన్న 13మందిలో 8 మందిఆంధ్రప్రదేశ్-తెలంగాణకు చెందినవారు. వారిలో ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్, పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్, కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసా, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, పాక హనుమంతు అలియాస్ గణేశ్, కట్టా రామచంద్ర అలియాస్ రాజుదాదా ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పాతికేళ్ల తర్వాత ఒక్క చోటికి పూర్వ విద్యార్థులు...

### పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.- ఉపాధ్యాయులు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ) : మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్లో 2000-2001 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.25 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు.పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.దాదాపు పాతికేళ్ల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషి వల్ల ఉద్యోగం చేస్తున్నామని పలువురు కొనియాడారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వరాజ్ బాబు, రవీందర్ రెడ్డి,ఖాజమైనోద్దిన్, నర్సయ్య,శేశిధర్, విజయ్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దివాకర్ యాదవ్ మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు మండల స్థాయి కార్యక్రమాలు

### భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా.. సెప్టెంబర్ 17 నుండి మండల స్థాయి కార్యక్రమాలకు పిలుపు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని దుబ్బచర్ల గ్రామంలో.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో... భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల కళాశాల... యాదేశ్ మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ పిలుపుమేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి మండలంలోని దుబ్బచర్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో.. మండల అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో ఒక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని బీజేపీ పిలుపునిచ్చారు. అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగయ్య యాదవ్ మాట్లాడుతూ "హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించింది. ఈ చరిత్రను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. అలాగే, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 75వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు. అదేవిధంగా, సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి ,సేవాపక్షం ఉస్తావాల జిల్లా కన్వీనర్ అనంతయ్య గౌడ్,మండల సేవాపక్షం కన్వీనర్ సిద్దోజు మాధవ చారి,కో కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ యాదవ్ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు ఆర్ దేశ్యనాయక్,మంత్రి ముత్యం,కాసాని వెంకటేష్ గౌడ్,మండల బీజేపీ సర్పంచులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిష్కారం

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 4625 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -712, ఈ పెట్టి కేసులు -775, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 2972, మైనర్ డ్రైవర్ కేసులు-8, సైబర్ కేసులు -158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ కు పితృవియోగం

### సిరిగద్దే ముత్తయ్యకు నివాళులర్పించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మండల బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తండ్రి సిరిగద్దే ముత్తయ్య అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున చనిపోగా వారి పార్థివ దేహానికి సందర్శించి పూలువేసి నివాళులర్పించిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ముత్తయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్,



బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, బత్తుల రవికుమార్, చీమ లక్ష్మయ్య, శ్రీధర్ గద్దల, వెంకట్రావు ఉడుగు, ఉపేందర్ రెడ్డి దొడ్డి, గుంతేటి వెంకటేశ్వర్లు, వీరబాబు, ఆధర్ బాబా, శ్రీను, మాజీ సర్పంచ్ తమీర వెంకటరెడ్డి, మట్టా కృష్ణారావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవి కుమార్, గుగ్గిల అంబేద్కర్, తాటికొండ కిరణ్, షేక్ సైపుద్దీన్, మాజీ ఎంపిటిసి గోళ్ళ లింగయ్య, గొల్ల చీమ లక్ష్మయ్య, కర్నాటి శ్రీను, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, పోలేపొంగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా

### పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



తిరుమలాయపాలెం, నేటీ శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలాయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు తిరుమలాయపాలెం పిండ్రిప్రోలు కేశవాపురం అజ్మీర తండా తెట్టెలపాడు దమ్మాయిగూడెం పాతర్లపాడు హైదర్ సాయిపేట చంద్రు తండా గోల్ తండా జోగులపాడు మేడిద పల్లి ఏలువారి బీరోలు బచ్చోడు బచ్చోడు తండా జూపెడ కాకరవాయి సోలిపురం సుద్దవాగు తండా రఘునాథ పాలెం సుబ్లేడు హస్నాబాద్ మహమ్మదాపురం ఇస్లావత్ తండా గ్రామాలకు



చెందిన ఒక్కొక్క కుటుంబాలకు 10000 రూపాయలు చొప్పున 70 కుటుంబాలకు సుమారు 7 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ కొప్పుల అశోక్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వనవాసం నరేందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ జడల నగేష్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ బత్తుల రవికుమార్ ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ మాజీ రామసహాయం అరవింద్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి ఎంపిటిసిలు గోళ్ళ లింగయ్య గుగ్గిళ్ళ అంబేద్కర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి షేక్ సైపుద్దీన్ లంజపల్లి శ్రీనివాస్ హలావత్ శ్రీనివాస్ పంది అంజయ్య కట్కూరి శ్రీనివాస్ రెడ్డి మోరపాక నాగయ్య గూడూరు ఉపేందర్ శ్రీనివాస్ రెడ్డి రావూరి యాకుబ్ రావు చామకూరీ శ్రీనివాస్ పప్పుల సుధాకర్ . బోడ బాలాజీ దొడ్డ గురవయ్య జడల రమేష్ సోమనబోయిన మహేష్. తిమ్మిడి వెంకట్ బెజ్జనబోయిన నరేష్ ఉపేందర్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ రాంబాబు శ్రీను పుసులూరి సురేష్ షేక్ సలీం చీకటి శ్రీను ఫయాజ్ బానోతు రాజేష్ సిమ్లా పోలే పొంగు నరసింహారావు . ఉపేందర్ . భాస్కర్ పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి

### సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం

### విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వతంత్ర భారత దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం



పట్టణంలోని 17వ వార్డు న్యూ గొల్లగూడెంలో జరిగిన సద్ధస్సుకు అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసేప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజేపీడి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంట సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. ప్రజా, కార్మిక హక్కులకోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం మార్గదర్శకమని, నాటి సాయుధ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్ తరాలకు చైతన్యం కలిగించటం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల బాధ్యతని అన్నారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన సాయుధ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేకపోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, పురుషోత్తం, దుర్గ, అమన్, పుష్పలత, అస్మత్, ముక్త్యార్, మల్లయ్య, పి రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బుతో రోడ్డుకు మరమ్మతులు.

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు,ప్రజలు.!



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండలంలోని పరిధిలోని కొండా రెడ్డి పల్లి గ్రామం నుండి బాలానగర్ మండలంలో చిన్న రేవల్లి వెళ్లే రహదారి ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు మరింత దారుణంగా తయారైంది.దీంతో వాహదారులు నానా అవస్థలు పడుతున్నారు.వర్షాలకు గుంతలు పడి పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పాడి,రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రైతుల ఇబ్బంది చూడలేక గ్రామానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షులు త్రిప్పి శెట్టి సుదర్శన్ తన సొంత నిధులతో మట్టితో మరమ్మత్తులు చేయడం చేశారు.కాగా, రోడ్డును ఎప్పటికి ఉండేలా రోడ్డును వేయాలని రైతులు,ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ వెంట డిలర్ శ్రీను, నిరంజన్,శ్రీను, గ్రామ రైతులు ఉన్నారు..

## నేడు వికలాంగుల మహేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

### ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి..

### ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం సుబాన్ పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాది ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ రేపు జరిగే మహేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి అన్ని గ్రామాల నుంచి వృద్ధులు వితంతువులు వికలాంగులను పెద్ద ఎత్తున తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000, ఇతర ఆసరా పెన్షన్లు 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000, వెంటనే ఇవ్వాలి ఆమె ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి లేకపోతే వృద్ధులు వితంతువులు వికలాంగుల సత్త ఏందో త్వరలోనే చూపిస్తాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వర్కల్ కుమార్ ఎర్ర వెంకటయ్య వర్కర్ మస్తాన్ సిద్దాపురం కమలమ్మ వర్కల సుమతి, ఎర్ర సరోజ, సుభద్ర,ఎర్ర రజిని, ఎర్ర నీలమ్మ, పాల్గొన్నారు

# కాన్షీరామ్ రాజకీయ నినాదమే తెలంగాణలో బలపడాలి

## అణగారిన కులాల కోసం బీఎస్పీ పునరుత్తేజం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో..ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఇబ్రాం శేఖర్ గతంలో బహుజన్ సమాజ్ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా,డిప్యూటీ మేయర్‌గా గెలిచి,నేడు బహుజన్ సమాజ్ పార్టీ కొత్త తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మేము ఆనందంగా స్వాగతం పలుకుతున్నాము.ఈ సందర్భంగా ఇబ్రాం ను వారి నివాసం బాలాపూర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.తెలంగాణలో మాన్యశ్రీ కాన్షీరామ్ ఆలోచన విధానం ముందడుగు వేయాలని,అణగారిన కులాల అభ్యున్నతికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ,బీఎస్పీ నాయకులు ఎర్పుల అర్జున్,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేరీ ఇమాక్యులేట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఘనంగా హిందీ దివస్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండల పరిధిలోని పాటిగడ్డ మేరీ ఇమాక్యులేట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఘనంగా హిందీ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రార్థనా గేయాలను హిందీలో ఆలపించారు. హిందీ టీచర్లు విద్యార్థులకు హిందీలో సందేశాలు ఇచ్చారు.హిందీ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం విద్యార్థులు హ్యాపీ హిందీ దివాస్ డే నమోనను ఆకృతిని చూపరులను ఆకటుకుంది.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జైసి సిస్టర్, ప్రిన్సిపల్ మితా సిస్టర్ ,వైస్ ప్రిన్సిపాల్ లవిన, సిస్టర్ సిస్టర్ క్యారోల్ మరియు విద్యార్థుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన..

## మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ మోహన్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మోహన్ రెడ్డి తో పాటు జన్మదిన వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

## కురుమ సంఘం పెద్ద కురుమగా కొట్టమల్ల మల్లేష్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 14: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆదివారం రోజున కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కురుమ సంఘం పెద్ద కురుమగా కొట్టాముల మల్లేష్ ను ఎన్నుకోవడం జరిగింది.అదేవిధంగా సెల్వోజి నిట్టు బాలయ్యని,బీరప్ప స్వామి ఆలయ చైర్మన్ అరిగే జంగయ్యను,ఆలయ ఉపాధ్యక్షుడు గౌర బీరప్పని,కోశాధికారి చిట్టె శివకుమార్ ,కురుమ సంఘం సభ్యులు అందరూ కలిసి బీరప్ప స్వామి గుడివద్ద నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యూత్ సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.

# చల్లా నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శివసేనారెడ్డి

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన అధ్యక్షులు జాకిడి చరణ్ రెడ్డి



**( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో... తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన అధ్యక్షులు జాకిడి చరణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మరియు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ఈ యొక్క జన్మదిన వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది**

# అన్నదానాలు చేయడం భగవంతుడు మెచ్చే. మహోత్తర కార్యక్రమం

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం మరియు చవితి పందిళ్లలో అన్న సమారాధనలు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము



గుడివాడ, సెప్టెంబర్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): అన్ని దానల కెల్లా అన్నదానం గొప్పదని, దైవ కార్యక్రమంలో అన్నదానం చేయడం భగవంతుడు మెచ్చే కార్యక్రమమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ముగియడంతో జరుగుతున్న అన్న సమారాధనల్లో పాల్గొనడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా ముగియడంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన అన్న



సమారాధనల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు.ముందుగా మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహా అన్న సమారాధనను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎమ్మెల్యే రాము స్వయంగా భోజనాన్ని వడ్డించారు. అనంతరం గౌరీ శంకరపురంలోని అక్షయ ఫ్రెండ్ సర్కిల్ ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి ఇంటర్నేషనల్ పరివార్, 31వ వార్డు రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ వినాయక భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సమారాధనలను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో 12 వేల మందికి మహా అన్న సమారాధన ఏర్పాట్లు చేసినట్లు కమిటీ చైర్మన్ సాయన్న రాజేష్ తెలిపారు.అన్న సమారాధన కార్యక్రమాల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,



జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి నాయకులు గుత్తికొండ శ్రీ రాజాబాబు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోరిపర్తి సుబ్బారావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పేద్దు వీరభద్రరావు. గోకవరం సునీల్, రామదేని వేణు, నిమ్మగడ్డ సత్యసాయి, ఏసు పాదం, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బెజవాడ బాజేశ్వరరావు , బాలాజీ, దేశ్ కళ్యాణ్, దూతిక శ్రీను, 31 వార్డ్ బొంబాయి శ్రీను,అంకెం సీతారామ్, చింతపల్లి ప్రసాద్, చాలాసాని శౌరి బాబు మద్రి సింహాచలం, పిండి శివ, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ సభ్యులు, అక్షయ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు, 31 వ వార్డు యూత్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్, ఎన్టీఆర్ పట్టుదల రెండు కలగలిపిన వ్యక్తి లోకేష్

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగువారు సురక్షితంగా స్వదేశానికి చేరుకోవడంతో హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాము

## ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేసి నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు వారిని స్వదేశానికి చేరుకునేలా చేసిన మంత్రి నారా లోకేష్ చేసిన కృషి ఎనలేనిది

## లోకేష్ సహకారంతో ఎందరో గల్ఫ్ బాధితులు స్వదేశానికి చేరుకున్నారు.వారిలో గుడివాడకు చెందిన బాధితులు కూడా ఉన్నారు



గుడివాడ, సెప్టెంబర్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): తెలుగువారు ప్రపంచంలో ఎక్కడ ఆపదలో ఉన్న వారికి నేనున్నానని ముందుకు వచ్చి లోకేష్ ఆదుకుంటున్నారు. నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడంలో లోకేష్ చేసిన కృషి అభినందనీయం.లోకేష్ ఏ పని చేసిన చంద్రబాబుల ఆలోచిస్తూ... నిబద్ధతతో పూర్తి చేస్తున్నారు.నేపాల్ లో చిక్కుకున్న వారిని గుర్తించడం దగ్గర నుండి వారికి ధైర్యం చెబుతూ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభలో సైతం ఆయన పాల్గొనలేదు.యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక విమానాలు ఏర్పాటుచేసి తెలుగు వారంతా స్వదేశానికి చేరుకునే వరకు అవిశ్రాంతంగా లోకేష్ కష్టపడ్డారని అన్నారు.గుడివాడకు చెందిన పలువురు గల్ఫ్ బాధితులు సురక్షితంగా స్వదేశానికి చేరుకోవడంలో లోకేష్ అందించిన సహకారం ఎనలేనిది. తెలుగువారి సంరక్షణ కోసం లోకేషన్ చేస్తున్న కృషిని అభినందిస్తూ బాధితుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. లోకేష్ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గోర్జీ సత్యనారాయణ,పంద్రాజు సాంబశివరావు, కంచర్ల సుధాకర్, మెరుగు మోజేష్,నేరుసు కాశి,వసంతవాడ దుర్గారావు,మరిది రోహిణి కుమార్, గొర్ల శ్రీలక్ష్మి, ఇమాన్యుయల్, కరుణ కుమారి, లారా, ఆదినారాయణ, రజినికాంత్, పెద్దిఇంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు చేసిన వీరోచిత పోరాటాన్ని బిజెపి నాయకులు వక్రీకరించడం సిగ్గుచేటు

## - జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవలు రాజేంద్రనగర్ ఏఆర్ దేవరాజు భవన్ లో సిపిఐ రాజేంద్రనగర్ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి.



రాజేంద్రనగర్,సెప్టెంబర్14(నేటి శుభోదయ): తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు చేసిన వీరోచిత పోరాటాన్ని మార్చి బిజెపి నాయకులు అసత్య ప్రచారాలు చేయడం దిక్కుమాలిన చర్య అని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య హెచ్చరించారు.ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవలో భాగంగా సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో ఏఆర్ దేవరాజు భవన్ లో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య,సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్ రావు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్





పానుగంటి పర్వతాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ..నిజాం ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువుల అణిచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మాతృభాష కోసం,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి,మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు ధిక్కారస్వరం "బాంచన్ దొర కాల్మొక్త" అన్న వెట్టి మనిషి "దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో" అంటూ బందుకూలు పట్టిన కమ్యూనిస్టు పోరాటమది అన్నారు. హైదరాబాదు సంస్థాన రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు, జాగీర్దార్లు,భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే,నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాంను మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత చేయడం,మహిళలను వివస్త్రాలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం, మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు,జాకీర్దారులు జాగిర్దారులు,దేశముఖ్ లలో హిందువులు, ముస్లింలు ఉన్నారు.అదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు,అని ఆయన అన్నారు.సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పేద బడుగు బలహీన వర్గాలు సమిష్టిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువుల అణిచివేతకు,దోపిడీలపై జరిపిన పోరాటం,ఈ పోరాటంలో హిందువులు ముస్లింలు అన్నదమ్ములుగా పాల్గొన్నారు మతం రంగు పూలమాడమంటే రానున్న తరాలకు తెలంగాణ వీర చరిత్రను అందకుండా చేసే కుట్ర ఇందులో దాగి ఉంది కానీ ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వము బిజెపి ఉచ్చులో పడకుండా తెలంగాణ ప్రజల కోసం పోరాటాలు సాంస్కృతిక సామాజిక ఉద్యమాలకు ప్రేరణ ఇచ్చిన ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట ఫలితమే విలీన దినోత్సవాన్ని అధికారంగా నిర్వహించాల అన్నారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాటాల గాదాలు స్ఫూరించేలా అసువులు బాసిన వీరుల కమ్యూనిస్టు యోధుల త్యాగాలను భావితరాలు అందిపుచ్చుకునేలా ధైర్యంగా అధికారికంగా విలీనం దినోత్సవాన్ని జరిపాలని,తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టు యోధులను ఇప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారత కమ్యూనిస్టు పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నల్లమల్ల గిరిప్రసాద్ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి వేలాదిమందికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని విషయాన్ని గుర్తు చేస్తున్నారు. తెలంగాణ పోరాట చరిత్రను రాష్ట్ర పాఠ్యపుస్తకాల్లో అలాగే చిత్తశుద్ధి ఉంటే బిజెపి కూడా కేంద్ర పాఠ్యాంశంలో చేర్చాలి,సాయిధ పోరాటానికి పిలుపునిచ్చిన త్రిమూర్తులు రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,మగ్దుమ్ మోహినుద్దీన్ లా విగ్రహాలను ట్యాంక్ బండి పై ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు.దొడ్డి కొమరయ్య,షేక్ బందాగి,బొమ్మని ధర్మ బిక్షం,చాకలి ఐలమ్మ లాంటి వీరుల విగ్రహాలను ముఖ్య కూడలిలో ఏర్పాటు చేయాలన్నారు.తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీ సాధించి ఆయన కోరిక మేరకు పార్లమెంట్ భవనంలోకి మొదటి అడుగు వేసిన రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని పార్లమెంటులో పెట్టాలి,పోరాట కేంద్రాలను భావితరాలవారికి శృతి చిన్నంగా మార్చాలి,విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరిపితే దొరలు,దొరతనం ఉన్న పేదలు కొంతమంది రాజకీయ నాయకులు మినహా హిందువు,ముస్లిం అయిన యావత్ తెలంగాణ సమాజం పులకించే హృదయాలతో హర్షిస్తారు,గర్వంగా ఆస్వాదిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కన్యగారి లక్ష్మి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె.విజయానంద్ గౌడ్,సిపిఐ సీనియర్ నాయకులు మన్మరి రామచందర్,రాజేందర్ నగర్ సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యదర్శి జి సత్యం,సిపిఐ రాజేంద్రనగర్ మండల శాఖ కార్యదర్శులు పాండు, కాజా,సదానంద్,మౌనిక,మొగులయ్య,జ్యోతి,సాబేరు,సలీం,డిఓసి జిల్లా కౌన్సిల్ సభ్యులు బండి నరసింహ,ప్రజా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలికపూడి.సహాయ, సహకారాల కోసం ఎదురు చూస్తున్న

### -నిత్య అన్నదానం చేసే గుడి 1,116 లింగాల గుడి



తిరువూరు నేటి శుభోదయ ప్రతినిధి: గంపలగూడెం మండలం మేదూరు గ్రామంలో దివ్యశ్రీ చినరామ యోగేంద్ర స్వామి వారు 1,116 లింగాలఈ ఆలయాన్ని నిర్మించారు. ఆ తర్వాత ఆ స్వామివారు కాలం చేయటం జరిగింది. అప్పారావు వారి ధర్మపత్ని స్వయంప్రభ పుణ్య దంపతులిద్దరూ ఈ ఆలయ ఆశ్రమం నందు ఉండి ఈ ఆలయ ఆశ్రమం నందు 1-6- 2024 నుండి నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఆలయంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకి అన్నపూర్ణ కావిడి తోటి ఆలయములో ఆశ్రమంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న సకల దేవతలకి ఆరోగ్యం జరిపి ఆరోగ్యం ప్రసాదాన్ని అన్నప్రసాదంలో కలిపి ప్రతినిత్యం మధ్యాహ్నం 12 గంటలకి భక్తులకి అన్నదాన కార్యక్రమం జరుపుతున్నారు. ఈ ఆలయంలో గురు పౌర్ణమి శ్రీ స్వామివారి ఆరాధన, ఉత్సవాలు, దేవీ నవరాత్రులు, వినాయక నవరాత్రులు, కార్తీకమాస నెల రోజులు కార్తీక మాసం కార్యక్రమాలు, కార్తీక పౌర్ణమి నాడు మహా కార్తీక దీపోత్సవ కార్యక్రమం,మహా అన్నదాన కార్యక్రమాలు ఎంతో వైభవోపేతంగా జరుపుతూ మహాశివరాత్రి పర్వదినాన ఆ శివపార్వతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహిస్తూ ఉన్నారు. కావున విజయవాడ పార్లమెంట్ సభ్యులు. కేశినేని.చిన్న

## మంథని రెడ్డి సేవాసంక్షేమ సంఘం అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి



మంథని, సెప్టెంబర్-14 నేటిశుభోదయ: మంథని రెడ్డి సేవాసంక్షేమ సంఘం అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం ముంథని పట్టణంలోని రెడ్డి సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా మండల సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కర్క కొండారెడ్డి ప్రదాన కార్యదర్శి గా ఎలుక సత్యనారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ముసిపట్ల రమణారెడ్డి,మూల శేఖర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా లంబు ప్రభాకర్ రెడ్డి,అల్ల రమణారెడ్డి,గంట్ల పురేందర్ రెడ్డి మారం సత్యనారాయణ రెడ్డి, రిక్కల కిషన్ రెడ్డి,మాసిరెడ్డి రాజి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా చందుపట్ల సుధాకర్రెడ్డి వ్యవహరించారు. సహాయమలుగా చెల్లంకొండ గిరిధర్ రెడ్డి, గట్ల భరత్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం బలోపేతానికి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు సహకారంతో మీ అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## స్కేటింగ్ తో ఏకాగ్రత పెరుగుతుంది: కెఎల్ఆర్

### చిన్నారులకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యం

### రంగారెడ్డి- హైదరాబాద్ జిల్లాల స్కేటింగ్ పోటీలు ప్రారంభం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం లోని తుక్కుగూడ మున్సిపాలిటీ క్యాంపు ఆఫీస్ ఆవరణలో కేఎల్ఆర్ మాట్లాడుతూ.... చిన్నారుల శరీరకధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు - పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం





నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చదువుతోపాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు. హైదరాబాద్ - రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. ఏజ్ 6 - అండర్ 18 విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

### పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని పైనంపల్లి లో పలువురు కుటుంబాలను సందర్శించారు. చిన్నారులను ఆశ్వీరదించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు.. యూరియా అందుతుందా లేదా అని ఆరా తీశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోరకు కృషి చేయాలన్నారు. పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, డిసిసిబి డైరెక్టర్, పైనంపల్లి సోసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, నాయకులు కమదన ప్రవీణ్, శాఖమూరి సతీష్, మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పోరాటానికి విజయం

### నూతనంగా మత్స్య సోసైటీ ఏర్పాటు

### 64 మంది కి సభ్యత్వం అందించిన ప్రభుత్వం

### అప్పల నరసింహాపురంలో మత్స్యకారుల జాతర



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని అప్పలనరసింహాపురం మత్స్యపారిశ్రామిక సంఘం నూతనంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని చెరువు కు సోసైటీ ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి సహకరించాలని గత ఐదేళ్లగా పోరాటం చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం మత్స్యశాఖ గుర్తించింది. గ్రామానికి చెందిన 64 మందికి సభ్యత్వం ను అందించారు. కొత్తగా సోసైటీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మత్స్యకారులు చెరువు వద్ద సంబురాలు నిర్వహించారు. జాతర నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. మహిళలు బోనాలు ఎత్తుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సోసైటీ ప్రతినిధులు మాట్లాడారు...మత్స్యకారులను ఆర్థికాభివృద్ధి సాధించేందుకు సోసైటీ ని ఏర్పాటు చేసి తమకు సహకరించిన మత్స్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ప్రతినిధులు తోట వీరభద్రయ్య, శీలం వెంకటేశ్వర్లు, శీలం వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, బొమ్మకంటి చలమయ్య, చిన్నా, శీలం శ్రీనివాసరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మురుగులో మేము - బంగ్లాలో మీ,రా..కాలనీ వాసుల ఆగ్రహ జ్వాలలు

నేరెడ్ మెట్, సెప్టెంబర్ 14,నేటి శుభోదయ ప్రతినిధి: కాలనీ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత, ఆమె భర్త రాము యాదవ్‌పై మీర్జాలగూడ చిన్మయ మార్గ్, రాజానగర్, వెంకటాద్రి నగర్ పరిసరాల వాసులు తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం రోడ్డుపైకి



వచ్చి నిరసన తెలిపిన వారు "మురుగులో మేము - బంగ్లాలో మీరా", "ఎమ్మెల్యే డౌన్ డౌన్ - కార్పొరేటర్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని తీవ్ర హెచ్చరిక చేశారు.

### వర్షం పడితే మురుగుతో మునిగే జీవితం

చిన్మయ మార్గ్, రాజానగర్, వెంకటాద్రి నగర్ కాలనీలు గత ఎన్నో ఏళ్లుగా వర్షపు నీరు, మురుగు నీళ్లతో అస్తవ్యస్తమవుతున్నాయని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే ఎగువప్రాంతాల నుండి వర్దల్లా మురుగు నీరు ఇళ్లలోకి చేరి, కాలనీలోని చిన్న వీధులు చెత్తకుప్పలుగా మారుతున్నాయని వాపోయారు. దీని వల్ల పిల్లలు, పెద్దలు రోగాల పాలవుతుండగా, కొందరు జారిపడి గాయాలపాలు




అవుతున్నారని వివరించారు.

### 66 అడుగుల రోడ్డే 15 అడుగులా?

హుడా మాస్టర్ ప్లాన్ ప్రకారం 66 అడుగులుగా ఉండాల్సిన రోడ్డును కేవలం 15 అడుగులకే పరిమితం చేసి అక్రమ కట్టడాలకు కార్పొరేటర్ భర్త వత్తాసు పలుకుతున్నాడని వాసులు ఆరోపించారు. రోడ్డు బిగుతుగా ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనం, టాక్సీలు కూడా రాలేని దుస్థితి నెలకొని ఉందని వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఎన్నికల ముందు వాగ్దానం - ఇప్పుడు వంచన

ఎన్నికల ముందు రోడ్డు విస్తరణ, శాశ్వత పరిష్కారం కోసం నడుస్తానని వాగ్దానం చేసిన రాము యాదవ్ ఇప్పుడు నరరూపరాక్షసుడిలా మారి ప్రజల్ని మోసం చేస్తున్నాడని వాసులు మండిపడ్డారు. రెండు కోట్ల రూపాయలతో వేసిన బాక్స్ డ్రైనేజీ పనులు నాణ్యతలేని విధంగా చేసి, మురుగు నీటిలో కలిసిపోయినట్లు అయ్యాయని ఆరోపించారు.

### నిరసన పాదయాత్ర - మీడియా సమావేశం

ఆదివారం ఉదయం ప్లకార్డులు పట్టుకొని వాసులు తమ కాలనీ నుండి పాదయాత్రగా బయలుదేరి వెంకటేశ్వరస్వామి గుడి, రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు చేరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులలో సంధ్య, ఉమామహేశ్వరి, శోభ, కొమరమ్మ, మధు నాయుడు, కరుణాకర్, బాలుజీ నాయక్, వెంకటేష్, అవినాష్ పుడి, విద్య, మహాలక్ష్మి, జంగాల శ్రీరామ్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ - రోడ్డు విస్తరణ జరిగితేనే శాశ్వత పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు.

### ఆమరణ దీక్ష సవాల్



"కాలనీ సమస్యలు తక్షణం పరిష్కరించకుంటే మల్కాజ్గిరి చౌరస్తాలో నిరవధిక దీక్ష చేపడతాం. అక్కడికీ స్పందించకుంటే నేను స్వయంగా ఆమరణ దీక్ష చేస్తాను" అని స్వాతంత్ర్య సమరయోధుని కుమారుడు, కాలనీ వ్యవస్థాపకుడు జంగాల శ్రీరామ్ యాదవ్ ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సునీత, రాము యాదవ్‌లకు బహిరంగ సవాల్ విసిరారు.

## 1999-2000 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక వెల్జాల్ పాఠశాలలో చదువుకున్న 1999-2000 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




తలకొండపల్లి సెప్టెంబర్ 14(నేటిశుభోదయ): వారంతా 1999-2000 వ సంవత్సరంలో పదవ తరగతి చదివారు.ఎక్కడెక్కడో స్థిర పడ్డారు.కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుంటే.. మరికొందరు సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇంకొందరు స్వశక్తితో కష్టపడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.వీరంతా 25 ఏండ్ల తర్వాత ఆదివారం ఒక్కచోటుకు చేరారు.చిన్నపిల్లల్లా మారి సందడి చేశారు.ఆడిపాడి గంతులేశారు.చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు.ఈ అపురూప ఘట్టానికి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా మారింది.వెల్జాల్ హైస్కూల్లో 1999-2000,వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ వేడుకకు ఆనాడు పాఠాలు చెప్పిన 7 మంది ఉపాధ్యాయులతో పాటు,ఆ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ కు చెందిన దాదాపు 60 విద్యార్థులు హాజరయ్యారు.ఆడి పాడి సందడి చేయడమే కాకుండా ఆనాటి తీపి గురుతులను ఒకరికి ఒకరు నెమరు వేసుకున్నారు.ఆ బ్యాచ్ కు చెందిన 5 మంది వివిధ కారణాలతో మృతి చెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించి మౌనం వహించారు.భౌతికంగా చనిపోయిన మిత్రులు తమ మధ్య లేకున్నా వారి స్మృతులు తమతోనే ఉన్నాయన్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరినీ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి మెమంటోలను బహూకరించారు.ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులు శ్యాంసుందర్రావు,బ్రహ్మాచారి,ఖాజా ఆరిపోద్దిన్, నరసింహ్మా,వెంకట్ రాములు గౌడ్,అంజయ్య,శ్రీనివాసులు, మాట్లాడుతూ.. 25,సంవత్సరాల క్రితం పాఠాలు చెప్పిన తమను గుర్తుంచుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పూర్వ విద్యార్థులను అభినందించారు.రిటైర్మెంట్ అయి వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డ తమను వెల్జాల్ పాఠశాలకు తీసుకురావడం ఆనందాన్ని కలిగించిందని,విద్యార్థుల ప్రేమకు చాలా సంతోష పడుతున్నామని వెల్లడించారు.తాము పాఠాలు చెప్పిన విద్యార్థుల్లో చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులే కాకుండా వివిధ రంగాల్లో స్థిర పడటం గొప్ప విషయమన్నారు.ఎవరు ఎక్కడ స్థిరపడ్డా కలిసిమెలిసి ఉండి ఆపదలో ఉన్నవారికి అండగా ఉండాలని తెలిపారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసేందుకు సంవత్సరం పాటు కష్టపడ్డామని,వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డఅందరినీఒక్కచోటుకుచేర్చడానికి తీవ్రంగా శ్రమించామన్నారు. కష్ట పడితే ఫలితం దక్కుతుందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని,సంఘటిత కృషితో 1999-2000 బ్యాచ్ విద్యార్థుల్లో 80 శాతం మంది హాజరుకావడం గొప్ప విషయమన్నారు.ఈ ఆత్మీయ వేడుకల్లో శ్రీనివాసులు,ఆరిఫ్,శశి కుమార్,జనార్దన్ రెడ్డి,తూర్పు శ్రీను,బహుగుణ రెడ్డి,ఎండి మైనుద్దీన్, సుదర్శన్,శ్రీను,రామచందర్, రవి,పాండు గౌడ్,చంద్రయ్య, చేన్న కిష్టయ్య,శ్రీహరి,హరిలాల్,శ్రీశైలం, గణేష్, వరలక్ష్మి,మంజుల, స్వాతి, రమాదేవి సాయిలక్ష్మి,జ్యోతి, భాగ్య,అప్సర సుల్తాన్,అస్ర బేగం,గీత, వరలక్ష్మి,తదితరులు ఉన్నారు.

## యర్రంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్రెడ్డి ప్రమాణస్వీకారోత్సవం

### హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

### అభివృద్దే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తాం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, నేటి శుభోదయ ::: యర్రంపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా నియమించబడ్డ తాళ్లూరి చంద్రశేఖర్రెడ్డి ప్రమాణస్వీకారోత్సవం ప్రగడవరం గ్రామంలో శనివారం సాయంత్రం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడే వారికి పదవులు తప్పకుండా



దక్కుతాయనేదానికి ఈ సహకార పరపతి సంఘాల అధ్యక్షుల ఎంపికే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వంలో పొగాకు, పామాయిల్, కోకో రైతులకు మంచి మద్దతు ధర లభిస్తోందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర నిధుల కోసం తాను కూడా ఢిల్లీ లో నిరంతరం కృషిచేస్తున్నానని అన్నారు, చంద్రబాబు నాయకత్వంలో



రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు, అభివృద్ధి పనులలో కూడా దూసుకు వెళుతోందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలిచి వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. కొందరు నాయకులు కావాలనే కుట్రపూరితంగా విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, కానీ చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, తాను కలిసికట్టుగా ముందుకు వెళుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు.చింతలపూడి ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాంతానికి నీరు ఇచ్చే విధంగా తాను ప్రయత్నిస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్థానిక నాయకులకు హామీ ఇచ్చారు. అలాగే స్థానిక నాయకుల కోరిక మేరకు ప్రగడవరం ప్రాంతానికి కమ్యూనిటీ హాల్, కొత్త సిమెంట్ రోడ్లు మంజూరుచేస్తున్నట్లు ఎంపీ సభా వేదికగా ప్రకటించారు. తాగునీటి ఇబ్బందులున్నచోట ప్రతిపాదనలు తయారు చేసి ఇస్తే నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వందలాది పిఏసిఎస్ లు నష్టాల పాలయ్యాయి, వేలాది కోట్లు దుర్వినియోగమయ్యాయి. సొసైటీలను దోచుకుతిన్నారంటూ ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో రుణాలు తీసుకుని ఎగ్గొట్టారని, కొత్తగా ఎంపికైన అధ్యక్షులు వాటిని వసూలు చేయటంపై దృష్టిపెట్టాలన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, ఈ సహకార పరపతి సంఘాలను లాభాల బాట పట్టించే విధంగా పనిచేయాలని కోరుకుంటున్నానని చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. పామాయిల్ ధర ఈరోజు 19 వేలకు పెరిగిందంటే ప్రధాన కారణం మన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అని, పొగాకు, కోకో రైతుల కోసం కూడా ఎంపీ పోరాడి



రైతులకు ఎంతో మేలు జరిగేట్లు చేశారని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, ఇతర నేతలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే రోషన్ కుమార్, యర్రంపల్లి పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు ముత్తారెడ్డి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు తమ గ్రామానికి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ప్రధాన రహదారి నుంచి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేసిన పిఏసిఎస్ భవన ప్రాంగణం వరకూ మూడు కిలోమీటర్ల మేర జరిగిన భారీ ర్యాలీలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు.



## నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన..

### మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మరియు మాణిక్యము కూడా గ్రామ శాఖ అధ్యక్షులు లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. చాకలి యాదయ్యతో పాటు జన్మదిన వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, సెప్టెంబర్ 14 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఈ నెల 15వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు %ఎవవనిశీఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

### టెండర్ కాంట్రాక్టులు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి

### రెబ్బవరం బిసి గురుకులను సందర్శించిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా, నేటి శుభోదయ ::: రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనంలో ఉన్న గురుకుల విద్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి



విజ్ఞప్తి చేశారు, ఆదివారం మండల పరిధిలో రెబ్బవరం బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు సొంత భవనం లేక అరకొర వసతులతో చదువులు సక్రంగా చదవలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం సొంత భావన నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మించాలని కోరారుగురుకులాలకు సరఫరా చేసే సరుకులు కాంట్రాక్టర్లు నాణ్యమైన సరుకులను సరఫరా చేయాలని, ఎలాంటి అవకతవకలు లేకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని అందించాలని ప్రతివారం గురుకులాలకు సంబంధించిన అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారు చెప్పిన సమస్యలను అక్కడి ప్రిన్సిపాల్ వార్డెన్ సంబంధించిన వారిదృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనికోరారు బాలికలకు ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారికి నిపుణులైన



వైద్యులతో సకాలంలో వైద్య సౌకర్యాలు అందే విధంగా చర్యలు ప్రభుత్వం చేపట్టాలని కోరారు, మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి మెనూ ప్రకారం అన్ని అందించాలని సూచించారు, పేద విద్యార్థులు సక్రంగా విద్య అందే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## పెద్ద గోల్కొండ గ్రామంలో పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,సెప్టెంబర్14 (నేటి శుభోదయ): నేటితరం యువత అని రంగాల్లో ముందుండి సొంత కాళ్లపై నిలబడి వ్యాపారాలు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా



ముందుండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.ఆదివారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామంలో నార్సింగి మార్కెట్ కమిటీ



డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో సైదాబాద్ నివాసులు కుమార్ చారి యాజమాన్యులు నూతనంగా నిర్మించిన హెచ్ పీ పెట్రోల్ బంకును ప్రారంభించడానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ సీనియర్ నాయకులు కే.చంద్ర రెడ్డి చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నార్సింగి ఏఎంసీ మాజీ చైర్మన్ దూడల



వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,మున్సిపల్మాజీచైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి నీరటి రాజు ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,చిన్న గోల్కొండ పిఏసిఎస్చైర్మన్ బొమ్మ.దవనాకర్ గౌడ్, చిలక మర్రి మహేందర్ముదిరాజ్, సరికొండ వెంకటేష్,మాజీసర్పంచ్లువట్టెల సతీష్ యాదవ్, జగన్ గౌడ్,వెంకటేష్ గౌడ్,రవి, మాజీ ఎంపిటిసి గుడాల కృష్ణయ్య గౌడ్,కోటేశ్వర్ గౌడ్,రేణుక ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ రామ్ నాథ్ ముదిరాజు,విట్టల్ నాథ్ గౌడ్,సంతోష్ గౌడ్,పెద్ద గోల్కొండ గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మండల పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల ఐక్యతే లక్ష్యంగా ఖమ్మంలో గొప్ప ధార్మిక సభ

### 20న జరిగే మహా సభను జయప్రదం చేయండి భక్తరాదాసు కళాక్షేత్రానికి వేలాదిగా తరలిరండి మొహమ్మద్ ప్రవక్త (స.అ.సం) జీవిత సందేశాన్ని తెలుసుకోండి షేక్ ముజాహిద్ సాహెబ్, షేక్ హుస్సేన్ సాహెబ్ పిలుపు



ఖమ్మం , నేటి శుభోదయ ::: నిత్యం అల్లాహ్ ను ఆరాధించే ముస్లింల ఐక్యతే లక్ష్యంగా ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో గొప్ప ధార్మిక సభను నిర్వహిస్తున్నట్లు



సంఘం తెలంగాణ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ సాహెబ్ ఇషాఅతి, ఉపాధ్యక్షులు హుస్సేన్ సాహెబ్ స్పష్టం చేశారు. ముస్లిం సంఘాల ఐక్యత ద్వారానే భవిష్యత్తులో ముస్లింలు రాజకీయంగా, సామాజికంగా ఎదుగుదల సాధిస్తారని వారు అభిప్రాయపడ్డారు. 20న జరగనున్న ధార్మిక సభ విజయవంతం కోరుతూ ఆదివారం ఖమ్మంలోని ముస్తఫానగర్ లో సన్నాహక సమావేశాన్ని మహ్మద్ జవ్వాద్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త (స.అ.సం) జీవిత సందేశాన్ని గుర్తు చేసుకుంటూ ఈ ధార్మిక సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ముస్లింలు సంఘటితం కావాలన్న ముఖ్య ఎజెండాతో సభ జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడ ఏ ముస్లిం సోదరుడి కుటుంబానికి ఆపద సంభవించినా, అవసరం ఏర్పడినా "ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ" అలాంటి వారిని అక్కున చేర్చుకుని ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఎడ్యుకేషన్, హెల్త్ విషయాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా ముస్లింలను సామాజికంగా ముందుకు తీసుకెళ్లాలన్నదే ఐక్య సంఘం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ధార్మిక సభ ఈ నెల 20న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఈ సభకు



వేలాదిగా ముస్లింలు తరలి వచ్చి ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా హజ్రత్ మౌలానా ముహిబుల్లా సాహెబ్ నద్వీ (రాంపూర్ పార్లమెంట్ సభ్యులు, ఉత్తరప్రదేశ్), హజ్రత్ మౌలానా మొహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ రహ్మానీ లుద్యాన్వీ (షాహి ఇమామ్ పంజాబ్), జె.ఎన్.యు. ప్రొఫెసర్ డాక్టర్ హఫీజుర్ రహ్మాన్ సాహెబ్ (వ్యవస్థాపకులు, సుఫీ శాంతి స్థాపన డిల్లీ) వస్తారని పేర్కొన్నారు. తెలుగు ప్రసంగీకులుగా హజ్రత్ మౌలానా అబ్దులు ముస్తఆన్ సాహెబ్, నాజీమ్ జామియా అతీఖుర్, రహ్మాన్ విల్ బనాత్ పాల్గొంటారని వివరించారు. ముఫ్తీ అత్హర్ ఖాస్మీ సాహెబ్ సభను నిర్వహిస్తారని చెప్పారు. హజ్రత్ మౌలానా మొహమ్మద్ సయీద్, అహ్మద్ సాహెబ్ ఖాస్మి, హజ్రత్ మౌలానా ముఫ్తీ మొహమ్మద్ జలాలుద్దీన్ సాహెబ్ ఖాస్మి సైతం ఈ ధార్మిక సభకు హాజరవుతారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో మౌలానా సల్మాన్, ముఫ్తీ అల్లావుద్దీన్, హఫీజ్ జమీల్, ముఫ్తీ ఇమ్రాన్, హఫీజ్ హమీద్,మౌలానా జమీర్,హఫీజ్ ఇమ్రాన్ మస్జిద్ సిద్దిక్, సభ్యులు జహీర్, అప్సర్, అబ్దుల్ ఖదీర్, ఆసిఫ్, సయ్యద్ ఫిరోజ్ పాల్గొన్నారు.

## ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్ గా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ అందుకున్న నారా దేవాన్ష్

### లండన్ లోని వెస్ట్ మినిస్టర్ హాల్ లో అవార్డ్ అందుకున్న దేవాన్ష్ అవార్డ్ ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ చాలా గర్వంగా ఉందని, ఇదో ప్రత్యేకమైన ఘనతని వ్యాఖ్య




అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తనయుడు, పదేళ్ల యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ చదరంగంలో అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్ ను వేగంగా పరిష్కరించడం ద్వారా ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్ గా ప్రపంచ రికార్డ్ సాధించినందుకు గాను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్స్-2025 అందుకున్నాడు. లండన్ లోని వెస్ట్ మినిస్టర్ హాల్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని "ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్-175 పజిల్స్" అవార్డ్ అందుకున్నాడు. ఈ కార్యక్రమానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ ఘనతను సాధించేందుకు నారా దేవాన్ష్ గతేడాది చెక్ మేట్ మారథాన్ లో లాస్లో పోల్గార్ ప్రసిద్ధ చెస్ సంకలనం '5334 ప్రాబ్లమ్స్ అండ్ గేమ్స్' పుస్తకం నుంచి తీసుకున్న 175 సంక్లిష్టమైన చెక్ మేట్ పజిల్స్ ను వేగవంతంగా పరిష్కరించాడు. ఈ పజిల్స్ ఒకటి తర్వాత ఒకటి కష్టంగా మారుతూ వేగం, కచ్చితత్వం, ఆలోచనా నైపుణ్యాలను పరీక్షిస్తుంది. దేవాన్ష్ వీటన్నిటినీ అత్యంత తక్కువ సమయంలో పరిష్కరించడం ద్వారా రికార్డు సృష్టించారు. ప్రపంచ చెస్ రంగంలో అత్యుత్తమ యువ ప్రతిభావంతుల్లో ఒకరుగా దేవాన్ష్ కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించింది. ఈ విజయానికి దేవాన్ష్ అకుంఠిత శ్రమతో పాటు, తల్లి నారా బ్రాహ్మణి, తండ్రి నారా లోకేష్, కోచ్ కే. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహం అందించారు. ఈ విజయం గురించి మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "ఈ రోజు వెస్ట్మినిస్టర్ హాల్లో దేవాన్ష్ ఈ గౌరవాన్ని అందుకోవడం ప్రత్యేకమైంది. అతని ముందుచూపు, ఆలోచనాశక్తి, ఒత్తిడిలో ప్రదర్శించిన సమయస్ఫూర్తి, చిన్న వయస్సులోనే పూర్తిగా ఆటకు అంకితం కావడం వంటి విభిన్న శైలి వల్ల ఈ విజయం సాధ్యమైంది. తండ్రిగా దేవాన్ష్ అవిశ్రాంత శ్రమని నేను దగ్గరగా చూశాను. ఈ గుర్తింపు అతని కృషికి నిజమైన బహుమతి. మేమంతా అతను సాధించిన ఈ ఘనతకు ఎంతో గర్వపడుతున్నాం" అని అన్నారు. దీంతోపాటు దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా గతంలో సొంతం చేసుకున్నాడు. 7-డిస్క్ టవర్ ఆఫ్ హనోయ్ను కేవలం 1 నిమిషం 43 సెకన్లలో పూర్తి చేయడం, 9 చెస్ బోర్డ్స్ పై 32 పావులను సరైన పద్ధతి ద్వారా 5 నిమిషాల్లో అమర్చడంలో ప్రపంచ రికార్డులు సాధించాడు. ఈ రోజు లండన్లో జరిగిన అవార్డ్స్ కార్యక్రమంలో ఆయనకు లభించిన గుర్తింపు ఆయన కుటుంబానికి, అలాగే ప్రపంచ చెస్ రంగంలో భారత్ తరపున పెరుగుతున్న ఖ్యాతికి గర్వకారణంగా నిలిచింది.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

### బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ముట్టడికి శివకుమార్ మాదిగ పిలుపు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో జలపల్లి మున్సిపల్ ఇన్చార్జి ఎంజాల శివకుమార్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జల్పల్లి అధ్యక్షులు దేవేందర్ మాదిగ మాట్లాడుతూ.... వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికుల ఆధ్వర్యంలో పద్మ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాలాపూర్ మండలం ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి జరుగుతుంది కావున జల్ పల్లి మున్సిపల్ గ్రామాల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పెన్షన్ దారులు తప్పనిసరిగా హాజరు కాగలరని సమయాన్ని దృష్టిలో పెట్టుకొని హాజరు కాగలరని కోరుతున్నాము జల్ పల్లి మున్సిపల్ ఇంచార్జ్ యంజాల శివకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జల్ పల్లి అధ్యక్షులు దేవేందర్ మాదిగ

## వికలాంగుల వితంతు వృద్ధుల పెన్షన్ సాధనకై చలో ఎమ్మార్వో ఆఫీస్

### వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు జంగయ్య.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 14: యాచారం మండల పరిధిలోని చింతపట్లలో వికలాంగులు వితంతువులు వృద్దులులకు 15-09-2025 యాచారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరగబోయే పింఛన్ పెంపు ధర్నాకు అందరూ కదలి రావాలి,ఈ కార్యకమానికి ముఖ్య అతిథులుగా వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ, వికలాంగుల,వృద్ధుల,వితంతువుల పింఛన్ సాధనకై యాచారం ఎమ్మార్వో ఆఫీసు ముందు జరిగే మహాధర్నకు చింతపట్ల గ్రామం నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,కొత్త పింఛన్లు విడుదల చేయాలి,పెంచుతమన్న పింఛన్లు వెంటనే పెంచాలని,ఈ మహా ధర్నా ఉద్దేశం అని ఆయన తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పట్ల చిన్నచూపు చూస్తుందని వృద్ధులు చేతగాని వాళ్లు అని వితంతువులు ఏం చేయలేరు అనే ఉద్దేశంతో ఇప్పటివరకు 21 నెలలు గడుస్తున్న,మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,మోసపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు,వెంటనే పెన్షన్లు పెంచాలి కొత్త పింఛన్లు ఇవ్వాలి,లేదంటే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాచారం ఉపాధ్యక్షులు సలీం, వి హెచ్ పి ఎస్ చింతపట్ల అధ్యక్షులు చెక్క రమేష్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొండ్రు శంకర్, ఎం ఎస్ పి అధ్యక్షులు జోగు సత్యం, వి హెచ్ పి ఎస్ మహిళా అధ్యక్షులు నరుమాళ్ళ బుగ్గమ్మ ,మాస్కు లక్ష్మమ్మ , మహేష్, మాస్కు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు, ఏలూరి నాగేశ్వరరావు గార్ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



(నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 14: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారి సారథ్యంలో నోవా అగ్రి గ్రూప్స్ , గ్రీన్స్ పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు, ఏలూరి నాగేశ్వరరావు గార్ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు...

## రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం

### స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 14: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల్ లింగంపల్లి పరిధిలోని మనోహరాబాద్ లో మాతృదేవోబవ ఏలైట్ ఫార్మ్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు,వేముల వీరేశం తో కలిసి,పాల్గొన్న టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, నవీన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేఖ్ లేంగే..అరెరే దేఖ్ లేంగే..
# తోడగొట్టి చెపుతున్నాం రండిరా చూసుకుందాం



రాజేంద్రనగర్,సెప్టెంబర్14(నేటి శుభోదయ):దేఖ్ లేంగే..అరెరే దేఖ్ లేంగే.. తోడగొట్టి చెపుతున్నాం..ఈ రోడ్డుపై ఎవరొస్తారో.. దేఖ్ లేంగే..అరెరే దేఖ్ లేంగే..అంటూ వీధి కుక్కలు రోడ్డు పై వచ్చి పోయే వారిని గ్రామ సింహాలు (కుక్కలు) భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.ఇదెక్కొక్కడో కాదు జల్ పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామ్ కాలనీ వీధి కుక్కలు గుంపులు గుంపులుగా విధుల్లో రోడ్లపై సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# స్పోర్ట్స్ దుస్తులు వితరణ చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్14(నేటి శుభోదయ): నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గిరిజన ఆశ్రమ పాఠశాల సిరికొండ విద్యార్థులకు నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజి నరేష్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పోర్ట్స్ దుస్తులను విద్యార్థులకువితరణచేశారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాస్మోటిక్ చార్జీలు పెంచామని అన్నారు. నాణ్యమైన విద్యతోపాటు,నాణ్యమైన ఆహారం పెడుతున్నామని,ముఖ్యంగా శారీరక దృఢత్వం ఉండడానికి స్పోర్ట్స్ లో ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నామని అన్నారు.రాష్ట్రస్థాయి,నేషనల్ స్థాయిలో ఆటలు ఆడి రాష్ట్రానికి,జిల్లాకు,గిరిజన పాఠశాలకు,నిజామాబాద్ రూరల్ నియోజవర్గానికి పేరు తేవాలని అన్నారు.సిరికొండ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వివిధ స్పోర్ట్స్, గేమ్స్ రాష్ట్ర స్థాయి వరకు వెళ్లారని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గోపి,గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు భోజరాం,ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్,ఉపాధ్యాయులు సంజీవ్,ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్,రాజేశ్వర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సేవా పక్షం 2025 మంథని బిజెపి హర్ హఫ్తా బైటక్ వ్యూహరచన



మంథని, సెప్టెంబర్-14 (నేటిశుభోదయ): ప్రతి ఆదివారం మంథని పట్టణం లోని బీజేపీ కార్యాలయంలో విజయవంతంగా జరుగుతున్న బిజెపి హర్ హఫ్తా బైటక్ ఈ ఆదివారం పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సేవా పక్షం 2025 కార్యక్రమాలపై విస్తృత చర్చ జరిగింది. రానున్న సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కేంద్ర, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు చేపట్టబోయే కార్యకలాపాలను విజయవంతం చేయడానికి కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్గా నాంపల్లి రమేష్, కో-కన్వీనర్గా బోయిని నారాయణ, మండల కన్వీనర్గా మధుకర్ రెడ్డి, మండల కో%-%కన్వీనర్గా ఎల్క సదానందం నియమితులయ్యారు. విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం, ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్, స్వచ్ఛ భారత్, కిసాన్ మోర్చా కార్యక్రమాలు, ప్రజాసేవా కార్యక్రమాలు వంటి అనేక అంశాలు కార్యాచరణలో పొందుపరచారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్యప్రకాశ్, బిజెపి సీనియర్ నాయకులు నారమల్ల కృష్ణ, బూడిద తిరుపతి, ఆఇంటి మల్లేష్, పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఎడ్లసాగర్ మండల ప్రధాన కార్యదర్శి బూడిద రాజు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రేపాక శంకర్, మండల కార్యదర్శి బూడిద విష్ణు, మండల యువమోర్చా అధ్యక్షుడు తోటపల్లి లక్ష్మణ్, మండల కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్, మండల కిసాన్ మోర్చా కార్యదర్శి గుమ్మడి మల్లయ్య, నాయకులు ఈసంపల్లి కొమురయ్య, గుడ్ల గురువేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే




**మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 14(నేటి శుభోదయ): మాచర్ల పట్టణం, 22వ వార్డులో మాజీ కౌన్సిలర్ దేవళ్ళ అనుసూయమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతోవారి కుటుంబాన్ని పరామర్శించి దేవళ్ళ అనసూయమ్మ కుటుంబానికి పార్టీ ఎపుడూ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కోమెర దుర్గారావు, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు అనసూయమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**

# ఖబడ్దార్ అరవింద్ తప్పుడు మాటలతో ప్రజలను మభ్యపెట్టకు

## కాంగ్రెస్ పార్టీపై తప్పుడు మాటలు మాట్లాడితే గ్రామగ్రామాన నిన్ను తరిమి కొడతాం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి హెచ్చరిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 14 (నేటి శుభోదయ): ఆదివారం వేల్పూర్ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎంపీ అరవింద్,స్థానిక శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి అబద్ధపు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అందులో మొదటగా స్థానిక పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ఇటీవల బోధన్ లో జరిగిన సంఘటన ఉగ్రవాది అక్కడ కనిపిస్తే కాంగ్రెస్ పార్టీకి దానికి ముడి వేయడం జరిగిందని ఇది అరవింద్ పిచ్చి పట్టిన స్థితికి కారణమని,మొదటిసారి గెలిచిన అరవింద్ ఏదో పిచ్చోడిలా మాట్లాడితె రెండోసారి గెలిచిన తర్వాత నిశ్శబ్దంగా ఉన్నాడు అనుకుంటే అప్పుడప్పుడు వాతావరణంలో వస్తున్న మార్పులాగా అప్పుడప్పుడు జిల్లాకు వచ్చి సంబంధం లేకుండా ఏదో మాట్లాడాలి అనె రీతిలో పిచ్చికూతలు కూస్తూ దేశంలో ఎక్కడ ఏం జరిగినా కాంగ్రెస్ పార్టీకి ముస్లింలకు ఎంఐఎంకు ముడి వేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు.ఒకవేళ కాంగ్రెస్ పార్టీ దాడులకు సిద్ధంగా ఉంటే ఇప్పటికే బీజేపీ నాయకులపై ఎన్నో దాడులు జరిగేవి అని,కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజే చట్టం విషయంలో ఎవరి పని వారు చేయాలని ఎవరి పై దాడికి పాల్పడకూడదని చెప్పడం జరిగిందని అందుకే కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర అభివృద్ధి పైన తప్ప బిజెపి టీఆర్ఎస్ నాయకులు చేస్తున్న కుతంత్రాలపై ఆలోచించడం లేదు అని ఆయన అన్నారు.మరో పక్క స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి యూరియా కొరతపై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఎందుకంటే 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డి యూరియా కేంద్రం నుండి సరఫరా అవుతుందని తెలిసి కూడా కేంద్రం నుంచి బిజెపి తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరా తక్కువ చేసిందని మాట్లాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా అందించడం లేదని చెప్పడం బిజెపికి మద్దతు తెలపడం లాంటిదే అని మానాల మోహన్ రెడ్డి అన్నారు.కేంద్రం నుండి రాష్ట్రానికి యూరియా వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ మార్కెట్లో దానిని విక్రయిస్తే అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా పరిగణించాలని అంతేకానీ కేంద్రం నుంచి యూరియా రాకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం ప్రశాంత్ రెడ్డి బిజెపికి వత్తాసు పలకడమే అని ఆయన అన్నారు.ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో ఉంటూ రాష్ట్రానికి యూరియా పంపించాలని కేంద్ర మంత్రులను కలుస్తున్నారని ఆయన కూడా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వివక్ష చూపుతూ తెలంగాణకు యూరియాను తక్కువ సరఫరా చేస్తూ,పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కి ఎక్కువ పంపుతున్నారని దీనిపై కేంద్రంపై కొట్లాడాలని,రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు దద్దమ్మల్లాగా చూస్తున్నారు తప్ప రాష్ట్రానికి యూరియాను తీసుకు రావడం లేదు అని దుయ్యబట్టారు.కేటీఆర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాను సరఫర చేయడంలో విఫలం అయ్యాయని మేము ఓటు వేయడం లేదని కల్లబొల్లి మాటలు చెప్పి తప్పించుకున్నాడని,కానీ కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి మేము మీ ఓటు వేయాలంటే మా రాష్ట్రానికి యూరియా పంపించాలని డిమాండ్ చేయలేదని ఇది కేవలం బిజెపికి పరోక్షంగా మద్దతు తెలపడానికి చేసిన కుట్ర అని,మరొకసారి యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీస్తామని ఆయన అన్నారు.అదేవిధంగా స్థానిక ఎంపీ అరవింద్ వాస్తవాలకు భిన్నంగా కేవలం మతపరమైన విభేదాలు సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అడ్డగోలు విమర్శలు చేస్తే గ్రామ గ్రామాన మిమ్మల్ని మీ బిజెపి నాయకులను తరిమి కొడతామని మానాల మోహన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోపాల్గొన్న తెలంగాణ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి,మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్,జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్,బీసీ మండల్ ప్రెసిడెంట్ రమణ,కిషన్ సెల్ మండల ప్రెసిడెంట్ రవి,భగవాన్ దాస్,సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ మహేందర్,రమేష్, మల్లయ్య, ఇంద్రమ్మకమిటీ సభ్యులు రాజేశ్వర్,జేమ్స్ గంగారెడ్డి, రాజేందర్,కిరణ్ గౌడ్,జంగన్న,రమేష్, మైలారం గంగారెడ్డి, జంగన్న,మైపాల్ యూత్ కాంగ్రెస్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: కూటమి ప్రభుత్వం పాలనలో ముఖ్యమంత్రి సహాయ రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి బాధితులకు విరివిగా సహాయం మంజూరు చేసి, ఆదుకుంటున్నారని ఇది పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుస్తుందని రుడా చైర్మన్, తెలుగు దేశంపార్టీరాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సల అనంతరం సి.ఎం.ఆర్.ఎఫ్. కి దరఖాస్తు చేసుకున్న పలువురు బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్ లను అందజేశారు. దీనిలో భాగంగా కోరుకొండ మండలంలో శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన ఆళ్ల త్రిలోక వెంకట దుర్గకి రూ. 50,028/- విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కును బొడ్డు వెంకటరమణ చౌదరి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, సీనియర్ నాయకుడు, మాజీ జెడ్. పి.టి.సి.సభ్యులు తనకాల నాగేశ్వరరావు, బూరుగుపూడి సొసైటీ అధ్యక్షుడు కంటే నాగ కేశవరావు, నాయకులు మారిశెట్టి రమణ, మాతా ప్రభు, గోలుకొండ సత్యనారాయణ, బుద్ధా బ్రహ్మాజీ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నాయకులతో సమావేశం:తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్ర నగర్,సెప్టెంబర్14 (నేటి శుభోదయ):దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలకు డివిజన్లోనే అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం ఈనెల 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవ పక్వాడ పేరిట వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నామని బిజెపి పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..15రోజులపాటు నిర్వహించనున్న సేవా పక్వాడ పేరిట దశలవారీగా డివిజన్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించామన్నారు.ప్రధాని మోడీ జన్మదినం,విశ్వకర్మ జయంతి,తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 17న రక్తదాన శిబిరం,జాతీయ జెండా ఆవిష్కరణ,ప్రథమ ఇంజనీర్ విశ్వకర్మకు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.సెప్టెంబర్ 18న స్వచ్ఛభారత్,23న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు బస్తీలలో పర్యటన చేపట్టనున్నట్లు తెలియజేశారు.25న ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని సూచించారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 15 రోజులపాటు జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమాలను బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,రావుల భాస్కర్,అడికే మహేందర్,మురళీధర్ రెడ్డి,సంతు గౌడ్,తలారి చిన్న, మధుసూదన్ రెడ్డి,బబ్లు,శంకర్ రెడ్డి,ప్రభుదాస్,రఘునాథ్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లనే కోదాడకు తక్కువ యూరియా కేటాయింపు



కోదాడ, నేటి శుభోదయ ::: ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో కోదాడ అసెంబ్లీ నియోజకవర్గానికి స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లనే యూరియా తక్కువ కేటాయింపులు జరుగుతున్నాయన్న ఆరోపణలకు కోదాడ ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. కోదాడ నియోజకవర్గంలోని ప్రతి సొసైటీ పరిధిలో రైతులు అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా ఎండావాన లెక్క చేయకుండా మహిళలు, వృద్ధులు సైతం యూరియా కోసం పడుతున్న అవస్థలు, అగచాట్లు మనసున్న ప్రతి మనిషి మనస్సు ఆవేదన చెందుతున్నా ఎమ్మెల్యే ఇంతవరకు నోరు మెదపక, నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేసారు. యూరియా బస్తా ఒక్కంటికి రూ.266.50 ధర ఉండగా రైతులు 500 రూ.లు చెల్లించి కొనుగోలు చేస్తుంటే అటు ఎమ్మెల్యే, ఇటు అధికారులు. కండ్లు ఉండి కబోదిలా వ్యవహరించడం దారుణం అని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రైతాంగం పట్ల తమ బాధ్యతను గుర్తించిన్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

# త్రివేణిలో ఘనంగా హిందీ దినోత్సవం






ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. జాతీయ భాషగా హిందీ ప్రకటింపబడిన కారణంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీని జాతీయ హిందీ భాషా దినోత్సవం గా జరుపుకుంటారు. ఉత్తర దక్షిణ భారతదేశాల మధ్య భాషా సాంస్కృతిక వారధిగా హిందీ భాషను మన ప్రభుత్వం గుర్తించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి భారత దేశ సాంస్కృతిక, సామాజిక వారధిగా ఉత్తర దక్షిణ భారతదేశంలో ప్రజలు మేమంతా ఒకటే అనే భావనను పెంపొందించుకుంటూ త్రిభాషా సూత్రాన్ని అనుసరించి విద్యను అభ్యసిస్తూ ఉన్నారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వల్ల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా మనం మనగలమని అన్నారు. హిందీ భాష భారతీయులందరి భాష అని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లోని విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం

## గౌరవ అధ్యక్షులు వేణుగోపాలరావు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 14: ఇబ్రహీంపట్నం కేంద్రంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం కావడం సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహణలో, బ్రాహ్మణులను అందరిలాగా గౌరవించాలి,అదేవిధంగా బ్రాహ్మణులకు 5 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పించాలి అన్నారు. బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ సౌకర్యం కల్పించాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రాంతంలో ఉన్న బ్రాహ్మణులు అందరూ కలిసి రావాలని కోరారు, అన్ని కులాల కంటే బ్రాహ్మణ కులంలో చాలామంది నిరుపేదలు ఉన్నారు అన్నారు. నియోజకవర్గంలో బ్రాహ్మణులు 5000 మంది జనాభా కలిగి ఉన్నారు కనుక పేద బ్రాహ్మణులను ప్రభుత్వం గుర్తించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోహన్ రావు, కార్యదర్శి రాఘవేందర్ రావు, ఉపాధ్యక్షులు వసంతరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంను పాఠ్యాంశంలో చేర్చాలి

### సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్




**(నేటి శుభోదయ):** ఆదివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని తెలంగాణ ప్రభుత్వం పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరుతున్నామన్నారు.77వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా ఈనెల 11 నుండి 16 వరకు గ్రామ,మండల కేంద్రాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి,సభలు నిర్వహిస్తూ తెలంగాణ సాయిధ రైతంగ పోరాట విలీన దినోత్సవ చరిత్రను ప్రజలకు వివరించాలని సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలని కోరారు.నాడు నైజాంకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,మాక్దూమ్ మహినుద్దీన్,ఆరుట్ల కమల,రామచంద్రారెడ్డి, బొమ్మ గాని ధర్మభిక్షం,రాజ్ బహుదూర్ గౌర్,దొడ్డి కొమురయ్య,షేక్ బందగి,చాకలి ఐలమ్మలు భూమికోసం భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం విరోచిత పోరాటాలు చేశారని 4500ల మంది కమ్యూనిస్టుల ప్రాణ త్యాగంతోటే తెలంగాణ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని,3500 గ్రామాలు వేట్టి చాకిరి నుండి విముక్తి పొందాలని అన్నారు హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ భారత్ లో విలీనం చేయడం జరిగిందని అన్నారు ప్రస్తుతం బిజెపి సాయిధ పోరాట చరిత్రను హిందు-ముస్లిం పోరాటంగా వక్రీకరిస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ సాయుధ రైతంగ పోరాట విలీన దినోత్సవంను అధికారికంగా జరపడంతో పాటు ఇట్టి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బి.రఘురాం,రంజిత్,నగర నాయకులు సక్కి సురేష్,అనిల్,దేవేందర్,సాయమ్మ,గంగామణి,ఫిరోజ్,భాను,శుభోదు,కుశాల్ తదితరులు పాల్గొన్నారు

## లోక్ సభ ర్యాంకిగ్స్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి 11వ ర్యాక్



న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: లోక్ సభలో పార్లమెంట్ సభ్యుల పర్ఫామెన్స్ రిపోర్ట్ ను పార్లమెంట్ ఆదివారం ఢిల్లీలో విడుదల చేసింది. 2024 జూన్ 24 నుంచి 2025 ఏప్రిల్ 4వ తేదీ వరకు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్న డిబెట్లు, అడిగిన క్వశ్చన్స్, అటెండెన్స్ ఆధారంగా ఈ ర్యాంకులను పార్లమెంట్ ఇచ్చింది. ఈ నివేదికలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి 11వ స్థానంలో నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మొత్తం 78 ప్రశ్నలు అడగగా, 09 చర్చల్లో పాల్గొన్నారు. అదేవిధంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు శాతం 82.35గా ఉందని పార్లమెంట్ నివేదిక విడుదల చేసింది. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి లోక్ సభలో 11 వ ర్యాంక్ రావడం పట్ల నంద్యాల పార్లమెంట్ పరిధిలోని టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## కిర్లంపూడి లో ముద్రగడ పద్మనాభం ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ విజయబాబు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు,( నేటి శుభోదయ): మాజీ మంత్రి వైసీపీ పిఏసి మెంబర్ ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కిర్లంపూడి లో ముద్రగడ పద్మనాభం నివాసంలో ఏలేశ్వరం పట్టణ వైద్యులు సీనియర్ డాక్టర్ ఎస్ విజయ్ బాబు ఆదివారం కలిశారు. ముద్రగడ పద్మనాభం డాక్టర్ ఎస్ విజయబాబు మధ్య గత దశాబ్దాల కాలం నుండి వారి కుటుంబాల మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ డాక్టర్ ఎస్ విజయబాబు వైద్య వృత్తిలో ఉండి సమాజంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విజయబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఆయన చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్రోతు సత్యనారాయణ, అనుసూరి నాగేశ్వరరావు, కోరాడ నారాయణరావు, రౌతు సహదేవుడు, గోళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లో మహిళా సాధికారతకు పెద్దపీట..!

### జూలకంటి శోభారాణి




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నేటి శుభోదయ సెప్టెంబర్ 14: మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి పేర్కొన్నారు. ఆదివారం వెల్దుర్తి స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం వంద రోజులు ముగిసిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.



మండల పరిధిలోని మహిళా మణులకు విజయవంతంగా వంద రోజులు శిక్షణ ఇచ్చిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి శోభారాణి మాట్లాడుతూ..ఆడపడుచులప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తుందని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ లు, తల్లికి వందనం, ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను తీసుకొచ్చి మహిళలను ఆర్థికంగా పురోగమించేలా చర్యలు తీసుకుంటుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కే.జి.బి.వి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన

### మాచర్ల తహసీల్దార్ బి.కిరణ్ కుమార్



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నేటి శుభోదయ సెప్టెంబర్ 14: పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలో, ది.14.09.2025 ఆదివారం రోజున మాచర్ల తహసీల్దార్ బి.కిరణ్ కుమార్ మరియు మండల విద్యా శాఖ అధికారి అల్లి సురేష్, వారు మాచర్ల పట్టణములోని కేజీబీవి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖి చేయడం జరిగింది. అదే విధముగా కేజీబీవి పాఠశాలలో వసతలు, సరుకుల స్టాక్ రిజిస్టర్, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, మొదలగు వాటి పై విద్యార్థులను, మరియు సంబదిత సిబ్బందిని అడిగి తెలుసుకోనటమైనదని, కేజీబీవి పాఠశాలలో సిసి కెమెరాలు పరిశీలించటమైనదనీ, మరియు విద్యార్థినిలకు ఆరోగ్య శాఖ వారి నుండి ప్రతి నెల చెకప్ చేయుచున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడమైనది.



ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.కిరణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, వీఆర్వో ఆరుమళ్ళ నాగేశ్వరరావు, మరియు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారని తెలియజేశారు.

## ఛత్తీస్గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రిగుట్టల్లో సిఆర్పిఎఫ్ శిక్షణ పాఠశాల ప్రారంభం

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: బస్తర్ సరిహద్దు ప్రాంతాలు ఒకప్పుడు మావోయిస్టులకు బలమైన స్థావరం గా ఉండేది. వీటిని భద్రత దళాలు కూల్చివేశాయి. కర్రెగుట్ట కొండపై మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లో భాగంగా. తెలంగాణ ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లోని కర్రిగుట్టపై సెంట్రల్ రిజర్వుడ్ పోలీస్ ఫోర్స్ ( సిఆర్పిఎఫ్ ) యుద్ధ శిబిరాన్ని ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 700 ఎకరాల భూమిలో నిర్మించనున్న ఈ శిక్షణ శిబిరం మావోయిస్టులపై పోరాటంలో కొత్త ఆయుధంగా



నిరూపించబడుతుంది. కర్రిగుట్ట కొండను గతంలో మావోయిస్టులు బలమైన స్థావరం గా పరిగణించేవారు. కొన్ని రోజుల క్రితం, చత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా సరిహద్దులో ఉన్న ఈ కొండపై అతిపెద్ద ఆపరేషన్ నిర్వహించబడింది. దీనిలో 31 మంది మావోయిస్టులు



మరణించారు. చత్తీస్గఢ్ తో సహా దేశవ్యాప్తంగా మావోయిజాన్ని అంతం చేయడానికి 2026 మార్చి వరకు గడువు విధించారు. దీన్ని సాధించడానికి వర్షాకాలంలో కూడా బస్తర్ జిల్లాలో ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. బస్తరు జిల్లా సరిహద్దు ప్రాంతాలు ఒకప్పుడు మావోయిస్టులకు బలమైన స్థావరంగా ఉండేది. వీటిని భద్రత దళాలు కూల్చివేశాయి. ఎర్రిగుట్టపై, మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ క్రింద భద్రత దళాలు 2025 మే నెలలో 21 రోజుల పాటు ఆపరేషన్ నిర్వహించి 31 మంది మావోయిస్టులను మట్టు పెట్టింది. ఆపరేషన్ లో మావోయిస్టు అగ్రనేత కమాండర్ బసవరాజు మృతి చెందాడు, ఇతనిపై కోటి రూపాయలు రివార్డు ప్రకటించారు. ఈ విజయాల దృష్ట్యా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కర్రగుట్టలో సిఆర్పిఎఫ్ యుద్ధ శిక్షణ పాఠశాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

### మావోయిస్టుల కోటను తొలగించే వ్యూహం

సిఆర్పిఎఫ్ శిక్షణ శిబిరాన్ని కర్రగుట్టలో ప్రారంభించడం వల్ల మావోయిస్టుల వెన్ను విరగటమే కాకుండా బస్తరు జిల్లా అభివృద్ధికి కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది. ఇక్కడ ఈ శిబిరాన్ని ప్రారంభించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని, ఈ ప్రాంతమంతా భద్రత వ్యవస్థ కూడా బలోపేతం అవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యవల్ల మావోయిస్టుల బలమైన కోటను పూర్తిగా ఖాళీ చేయాలని వ్యూహంలో ఒక భాగం. సిఆర్పిఎఫ్ యుద్ధ శిక్షణ పాఠశాలను ప్రారంభించడం వల్ల మావోయిస్టుల పాత స్థావరాల నుండి తరిమివేయడానికి కూడా ఉపయోగపడుతుందని అభిప్రాయం.

### ఇది మావోయిస్టులను నిర్మూలించడంలో సహాయపడుతుంది

కర్రగుట్టలో నిర్మించనున్న ఈ శిబిరానికి నే ప్రాణుల సంక్షేమ బోర్డు సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఛత్తీస్గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ తెలిపారు. ఈ శిక్షణా పాఠశాలలో ఆధునిక ఆయుధాలు, అడవి యుద్ధం, ప్రత్యేక కార్యకలాపాల్లో శిక్షణకు ప్రత్యేక కేంద్రంగా ఉంటుంది. ప్రస్తుతం మావోయిస్టుల తో సిఆర్పిఎఫ్ దళాలు నిరంతరం ఎంతగానో పోరాడుతున్నాయి. ఈ శిక్షణ కేంద్రం వల్ల భద్రత దళాలు మరింత ప్రయోజనం పొందనున్నాయి.

## ప్రజలకు అందుబాటులో అదునాతన వైద్య సేవలు

### ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు

### నెల నెల ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### 153 మంది రోగులకు వైద్య సేవలు

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు మరింత అందుబాటులో అధునాతనమైన వైద్య సేవలను అందిస్తున్నట్లు



ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు అన్నారు. సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 33వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 153మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, మూత్రపిండాల వ్యాధులు, మూర్చ వ్యాధులు, పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారిచే 36మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతినెల ప్రజల నుంచి విశేషమైన స్పందన కనిపిస్తుందన్నారు. బీపీ షుగర్ తో పాటు ఇతర సాధారణ జబ్బులకు గురైన రోగులు క్రమం తప్పకుండా హాజరవుతున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన కంప్యూటర్ శిక్షణను నిరంతరం కొనసాగించడంతోపాటు, రెండో విడత కుట్టు మిషన్ శిక్షణను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో రోగులకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వినోద్ బాబు మురకొండ ఎంబీబీఎస్, ఎండి, డిఎం నెఫ్రాలజిస్ట్, డాక్టర్ వినూష యలమద్ది ఎంబీబీఎస్, ఎండి, డీఎం (న్యూరో ఫిజీషియన్ ), డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్, ఎంఎస్, ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు ), డాక్టర్ హస్నాద్ బాబా ఎంబిబిఎస్ కు బీపీ చెక్ చేసి, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె వీ రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు కొంగర నారాయణరావు, వాలంటీర్లు మంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్కరరావు , సిహెచ్ భాస్కర రెడ్డి కొత్త సోమశేఖర్, దండా సైదారావు, షేక్ జమాల్ పాషా, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామల మల్లికార్జున్, డి నాగేశ్వరరావు, వసుంధర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉద్యోగం ఇస్తామని మోసం చేసే వారిచేత సైబర్ నేరాలు చేయిస్తున్న వ్యక్తి పై పి.డి యాక్ట్ నమోదు

### చెంచల్గూడ జైలుకు తరలింపు

### రాష్ట్రంలో మొట్టమొదటిసారి సైబర్ నేరాల మీద పి.డి యాక్ట్ కేసు నమోదు

### సైబర్ నేరగాళ్లను ఉపేక్షించేదిలేదు

### పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 14 (నేటి శుభోదయ): నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని కొంత మంది నిరుద్యోగ యువతకు కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తాము అని నమ్మబలికి లావోస్,థాయిలాండ్ దేశాలకు పంపించి అక్కడ సైబర్ నేరాలకు పాల్పడేలా బలవంతం చేస్తున్న వ్యక్తిని నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల సమాచారం ప్రకారం,నిందితుడు యువతకు మంచి ఉద్యోగాలు,అధిక వేతనాలు ఇస్తామని చెప్పి,వారిని లావోస్,థాయిలాండ్ దేశాలకు పంపించేవాడు.అక్కడకు వెళ్లిన తర్వాత వారి పాస్పోర్టులు స్వాధీనం చేసుకుని చట్ట విరుద్ధమైన సైబర్ మోసాలకు బలవంతంగా పని చేయిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన కోలనాటి నాగశివ తండ్రి పేరు సత్యనారాయణ రాజు కోలనాటి వయస్సు 36 సం.ఎ, ప్రస్తుతం ఇంటి నెంబర్ 6-264/3/4/6/ఎ వెంకటేశ్వరకాలనీ,సుచిత్ర,జీడిమెట్ల,తెలంగాణ,ఇతని పై పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులు రాగా ఇతని పై ఈ దిగువ కేసులు నమోదు చేయడంజరిగింది.

1) Cr. No. 10/2025 U/S 318 (4), 351 (2), 308 (5), 127 (2), 143 r/w 61(2) pf BNS, 66(D) IT చట్టం2000-2008 మరియు section 24 of Emigration act of CCPS nizamabad తేదీ 03/03/20252) Cr. No. 11/2025 U/S 318 (4), 351 (2), 308 (5), 143 r/w 61(2) of BNS section 66(D) of IT act 2000-2008, section 24 Emigration act of CCPS nizamabad, ????: 03/03/20253) Cr.No. 107/2025 U/S 318 (4), 351(2) 308(5), 127(2), 143 R/W 61(2) of BNS sec 66 (D) IT act 2000-2008 and section 24 of Emigration act of PS Armoor4) Cr.No. 119/2025 U/S 318(4) BNS section 66 - D ఆఫ్ ITA 2000-2008 section 24 of the Emigration act chan-durthi PS

సిరిసిల్ల జిల్లా ) ఈ గ్యాంగ్ అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని,ఇందుకు గాను ప్రధాన సూత్ర దారుడైన కోలనాటి నాగశివ పై తేది: 13-9-2025 నాడు పి.డి యాక్ట్ 1986 తెలంగాణ (ప్రివెన్షన్ డిటెన్షన్) ను ప్రయోగించి ఇతనిని చెంచల్ గూడా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.కావున ఈ విధంగా ఎవ్వరయిన యువతను అధిక వేతనాలతో కూడిన ఉద్యోగలు ఇప్పిస్తామని,మోసపూరితమైన వాగ్దానాలు చేసి యువతను నమ్మించి విదేశాలలో ఉద్యోగాల పేరిట ఉద్యోగం కల్పిస్తాము అని తెలియజేసే సైబర్ నేరగాళ్లను ఉపేక్షించేదిలేదు అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., హెచ్చరించడం జరిగింది.



## విత్తనం నుండి మహా వృక్షం గా వనజీవి జీవితం'

### ౧- పుస్తకావిష్కరణ

### వనజీవి రామయ్య జీవితం ఆదర్శనీయం

### రచయిత నరేష్ జిల్లా అభినందనీయుడు : కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: వనజీవి రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని కాళోజీ అవార్డ్ గ్రహీత , ప్రముఖ కవి సీతారాం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు పద్మశ్రీ అవార్డు తెచ్చిన రామయ్య చరిత్రను పుస్తకంగా మలచి మనకు అందించిన రచయిత నరేష్ జిల్లా అభినందనీయుడని పేర్కొన్నారు. అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నరేష్ జిల్లా రచించిన 'విత్తనం నుండి మహా వృక్షం గా వన జీవి జీవితం' పుస్తకావిష్కరణ ఖమ్మం లోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ లో ఆదివారం సాయంత్రం జరిగింది. అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన సభలో సీతారాం మాట్లాడుతూ ఆరేళ్ళు గా రచయిత వన జీవి రామయ్య ను అనుసరించి అనేక విషయాలు తెలుసుకుని రాయడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ సభలో సామాజిక సేవకులు కడవెండి వేణుగోపాల్, ప్రముఖ కవులు రచయిత లు అట్లూరి వెంకటరమణ, సైదులు ఐనాల, నయిమ్ పాషా, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద ప్రసంగించారు. తొలుత రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రచయిత నరేష్ జిల్లాను అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామయ్య సతీమణి జానకమ్మ , అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ బాల సాహితీ వేత్త సయ్యద్ షఫీ , ప్రముఖ కవి వాగ్గేయకారుడు కన్నెగంటి వెంకటయ్య, కవులు ఎం వి రమణ, కోంద్రు బ్రహ్మం, నాగమోహన్, అమ్మఒడి బాబు, కళాకారులు మొగిలి, నాగ సాయి తదితరులు పాల్గొన్నారు. పమ్మి రవి, పాగి వెంకన్న, భద్ర, మోదుగు గోవింద్, నల్ల కృష్ణ పాడిన పాటలు సభికులను అలరించాయి.

## స్వార్థ రాజకీయాల కోసం కాలనీవాసులను బలి చేయకండి

### మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు జితేందర్.



రాజేంద్రనగర్, సెప్టెంబర్14 (నేటి శుభోదయ): స్వార్థ రాజకీయాల కోసం కాలనీ వాసులను బలి చేయకండి నిన్న వెంకటేశ్వర కాలనీలో జరిగిన సంఘటన చాలా బాధకరం కాలనీ వాసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక భౌతిక దాడి చేయడం ధురదృష్టకరం అని మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు జితేందర్ హెచ్చరించారు.అలాగే కొన్ని వార్త పత్రికలు కూడా దాడి చేసింది కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ అని గొడవకు కారణం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని పత్రికలలో రాసారు అని సూచించారు.పద్మారావుని కాంగ్రెస్ పార్టీ నుంచి సంవత్సరం క్రితం సస్పెండ్ చేయటం జరిగిందన్నారు.అయితే ఆయనకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు అని తెలిపారు.అక్కడ ఎవరు కాంగ్రెస్ పార్టీ నాయకులు లేరు,గాయపడ్డ కాలనీ వాసినీ పార్టీ కార్యకర్త అని రాయడం చాలా తప్పు అని హెచ్చరించారు.రాజు కానీ మిగిలిన వేంకటేశ్వర కాలనీ వాసులు కానీ కాలనీ సమస్యల మీదమాత్రమేమమ్మల్ని కలువడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ లాగా దొంగ నాటకాలు మాకు అవసరం లేదు అని అన్నారు.సిటిజన్ కౌన్సిల్ అని కాలనీ అసోసియేషన్ అనే ముసుగు వేసుకొని మళ్ళీ వాళ్ళే బిఆర్ఎస్ పార్టీలో కూడా పదవులు అనుభవిస్తున్నారు.ఏది ఏమైన కాలనీ వాసులపై బౌతిక దాడి చెయ్యడం అంగీకరించారని నేరం,ధీని పై తగిన విచారణ జరిపి తప్పు చేసిన వాళకి కఠిన శిక్ష వెయ్యాలి అని పోలీసు వ్యవస్థకి కోరడం జరిగిందని మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు జితేందర్ తెలిపారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

సోమవారం - 15 - సెప్టెంబర్ - 2025

## యువ ఇంజనీర్లకు స్ఫూర్తి మోక్షగుండం..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 14 నేటి శుభోదయ: యువ ఇంజనీర్లకు స్ఫూర్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. ఆదివారం మండలంలోని అలుగురాజుపల్లి న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన ఇంజనీరింగ్ డే కార్యక్రమాల్లో




ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని, మట్లాడారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకుని, గ్రౌండ్ లో బ్యాట్ పట్టుకుని సరదగా క్రికెట్ ఆడి, సేద తీరారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన




కార్యక్రమంలోని పాల్గొని, ఇంజనీరింగ్ డే వేడుకల్లో పాల్గొని, మాట్లాడారు. కడుపేదరికంలో జన్మించి, 30 దేశాల ఇంజనీర్లకు మార్గదర్శిగా నిలిచిన మేటి ఇంజనీరు మోక్షగుండం అని వివరించారు. ఆనకట్టలు నిర్మించడమే కాకుండా అనేక సంస్థలను



రూపకల్పన చేసిన గొప్ప సాంకేతిక నిపుణులు ఆయన అని విద్యార్థులకు గుర్తు చేశారు. విశ్వేశ్వరయ్య జీవితం వైట్ పేపర్ వంటిదని, ఆయన నిస్వార్థమైన సేవకు ప్రతీకగా భారతరత్న ఇచ్చి దేశం గౌరవించిందని చెప్పారు.అనంతరం మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లును ఎమ్మెల్యే జూలకంటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, గుండాల శ్రీను యాదవ్ , కళాశాల కార్యదర్శి జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రముఖ సివిల్ ఇంజనీరు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు విచ్చేసిన రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్





నేటి శుభోదయ దినపత్రిక. సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 14.: సత్తుపల్లి పట్టణం లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నందు తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు

## నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్



మాచర్ల ఆర్సి ఇన్చార్జి సెప్టెంబర్ 14:( నేటి శుభోదయ): పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ గా కృతిక శుక్ల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ తరపున పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై కలెక్టర్ సానుకూల దృక్పథంతో స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరుమళ్ళ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఏ.వి. రఘు నాదబాబు, సహాధ్యక్షులు షేక్ ఖాజావలి, సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు వి. వెంకటరామిరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు సురేష్, వెంకటేశ్వర్లు, మాబు వలి తదితరులు పాల్గొన్నారు.

## తాత వరల్డ్ లీడర్, మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్




అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి మనవడు, మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ అరుదైన ఘనత సాధించారు. తాతకు తగ్గ మనవడుగా వరల్డ్ స్థాయి అవార్డును అందుకున్నారు. ఫాస్టెస్ట్ చెక్‌మెట్ సాల్వర్‌గా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను నారా దేవాన్ష్ సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్లో ప్రముఖుల చేతుల మీదుగా దేవాన్ష్ అవార్డు స్వీకరించారు. అవార్డ్ ప్రదానోత్సవానికి మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును దేవాన్ష్ అందుకోవడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఇదో ప్రత్యేకమైన ఘనతని వ్యాఖ్యానించారు. ఒక తండ్రిగా పుత్రోత్సాహం పొందుతున్నానని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అటు దేవాన్ష్ అవార్డ్ సాధించడంపై టీడీపీ శ్రేణులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు వరల్డ్ లీడర్, ఆయన మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్ అంటూ టీడీపీ వర్గాలు సంబరాలు చేసుకుంటున్నాయి. గతేడాది డిసెంబర్ నెలలో దేవాన్ష్ చదరంగంలో ప్రపంచ రికార్డ్ నెలకొల్పిన విషయం తెలిసిందే. చదరంగంలో అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్‌ను వేగంగా పరిష్కరించడం ద్వారా కేవలం తొమ్మిదేళ్ల వయస్సులోనే ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్-175 పజిల్స్ రికార్డును సొంతం చేసుకున్నారు. వ్యూహాత్మకమైన ఆటతీరుతో 11 నిమిషాల 59 సెకన్లలో చెక్‌మేట్ పజిల్స్‌ను దేవాన్ష్ పూర్తి చేసి ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ నేపథ్యంలో తాజాగా లండన్‌లో నిర్వహించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ ప్రదానోత్సవంలో నిర్వాహకుల చేతుల మీదుగా దేవాన్ష్ అవార్డు అందుకున్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో భాగంగా వివిధ కేసులలో రాజీ పడి పరిష్కారం అయినందునకు నిజామాబాద్ జిల్లాకు 4వ స్థానము

### జాతీయ మెగా లోక్-అదాలత్ లో 7444 కేసులలో రాజీ సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన 42,45,273-00 రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు అందజేత

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 14 (నేటి శుభోదయ): జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులను,సిబ్బందిని అభినందించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపిఎస్., గత నెల రోజుల నుండి తేది: 13.09.2025 వరకు జరిగిన జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా,జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన,రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి,చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న

ఐ.పి.సి - బి ఎన్ ఎస్ = 501 కేసులు

సైబర్ క్రైమ్ = 138 కేసులు

ఇ-పెట్టి = 1958 కేసులు

డి.డి - ఎం.వి యాక్ట్ = 4985

మొత్తం = 7444 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా నిజామాబాదు జిల్లా కు సైబర్ క్రైమ్,వివిధ కేసులలో రాజీ మార్గం చేసినందుకు నిజామాబాదు జిల్లాకు 4వ స్థానం రావడం జరిగిందన్నారు.జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా ఉంచడంలో కృషి చేసిన అధికారులు,సైబర్ క్రైమ్ సిబ్బంది,కోర్టు సిబ్బందిని జిల్లా పోలీస్ కమీషనర్ అభినందించారు. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు.రాజీ మార్గమే రాజా మార్గం అని,రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు.ముఖ్యంగా సైబర్ బాధితులకు సత్వర న్యాయం చేయాలని, టి ఎస్ సి ఎస్ (తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో) డైరెక్టర్ శిఖాగోయల్ ఐపిఎస్ ఆధ్వర్యంలో 7 కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు,ప్రతి జిల్లాలో డి4సి ని ఏర్పాటు చేసి డియస్పి స్థాయి అధికారులచే పర్యా వేక్షించడం జరుగుతుందన్నారు. నిజామాబాదు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సైబర్ నేరాలలో ఈ జాతీయ మెగా లోక్-అదాలత్ నందు 138 సైబర్ క్రైమ్ కేసులలో 42,45,273-00 రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని,http://cyber-crime.gov.in పోర్టల్ నందు లాగిన్ అయి దరఖాస్తు చేయవచ్చు అన్నారు.ఈ సందర్భంగా జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు సైబర్ క్రైమ్ ఏసిపి వై.వెంకటేశ్వర్ రావ్,సిఐ ముఖిద్ పాషా,సి సి ఆర్ బి సి ఐ సతీష్,కోర్ట్ డ్యూటీ,సైబర్ సెల్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపిఎస్., అభినందించారు.

## అమరావతి రాజధాని అనేది దైవేచ్ఛ .. యాగంటి..

### జగన్మోహన్ రెడ్డి ని వైసీపీ పార్టీని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది ??.యాగంటి..



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 14నేటి శుభోదయ: ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు అయ్యాక ఒక మాట. జగన్ రెడ్డి మాటకు స్థిరత్వం లేదు. అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని జగన్ ఎంత రాక్షసంగా అణిచేయాలని చూసాడో అందరూ చూసారు అని కానీ ఇప్పుడు మళ్ళీ ఈ జె-టర్న్ తీసుకోవడం వెనుక ఇంకేదో కుట్ర ఉందని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు అని కనీస విలువలు లేని వ్యక్తి జగన్ రెడ్డి అని విశ్వసనీయత అనే పదానికి అర్థం తెలియని జగన్ రెడ్డి రాజధానిపై ఏడాదికో మాట ఎలక్షన్‌కి ఓ విధానం చూసిన జనం జగన్మోహన్ రెడ్డి ని అవసరాన్ని బట్టి రంగులు మార్చే ఊసరవెల్లి తోటి జగన్ రెడ్డి ని పోలుస్తున్నారని యాగంటి వెల్లడించారు.. మాచర్ల నియోజకవర్గం : రాజధాని అమరావతిపై జగన్ రెడ్డి రివర్స్ డ్రామాకు తెరతీశారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని అమరావతి పై మరో జగన్నాటకానికి తెర తీశాడు అని ఏరు దాటాక తెప్ప తగలేసే రకం జగన్ రెడ్డి ది అని 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని అని, తన నివాసం ఇక్కడే ఉందని ప్రజలను నమ్మబలికాడన్నారు.... అధికారంలోకి రాగానే, మాట మార్చేసి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెర తీశాడు జగన్మోహన్ రెడ్డి అని వెల్లడించారు... అయిదేళ్లలో ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా, రాజధాని లేని రాష్ట్రానిగా ఏపీని భ్రష్టు పట్టించాడరన్నారు. అమరావతిని స్మశానమని, మునిగిపోయే ప్రాంతమని చులకన చేసి జగన్ రెడ్డి సహా వైసీపీ నాయకులంతా మాట్లాడారన్నారు... ఆంధ్రుల చిరకాల కలయిన అమరావతి కోసం భూములిచ్చిన రైతులను, మహిళలను పెయిడ్ ఆర్టిస్టులంటూ హేళన చేశారన్నారు... వారిని నిర్బంధాలకు గురిచేస్తూ, పోలీసులతో కొట్టించారన్నారు...జగన్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు.... నిన్నగాక మొన్న తన నీలి మీడియాలో అమరావతి వేశ్యల నగరమంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా తప్పుడు మాటలు ఆడించారన్నారు... ఇన్ని విధాలా అమరావతిపై విషంకక్కిన జగన్ రెడ్డి ఇపుడు రాజధానికి అనుకూలమంటూ చెప్పడం మరో జగన్నాటకానికి తెర తీయడమేనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికిని కాపాడుకోడానికి జగన్ రెడ్డి ఆడుతున్న రివర్స్ డ్రామా అని వెల్లడించారు..అయితే కాళ్ళు పట్టుకోవడం, లేకుంటే జుట్టు పట్టుకోవడం జగన్ రెడ్డి కు అలవాటేనన్నారు.... ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి దైవ నిర్ణయమని (దైవేచ్ఛ) సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు భూమి పూజ చేసిన ప్రాంతమని ఆంధ్ర రాష్ట్ర ఐదు కోట్ల ప్రజల కలల రాజధాని అని జగన్మోహన్ రెడ్డి గాని వైసీపీ పార్టీ గానీ అమరావతిలో గడ్డి పరక కూడా పీకలేరని మూడు రాజధానులను డ్రామా చేసినా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండ్ వైసీపీ నాయకులు నేడు అమరావతి రాజధానిని అంటున్నారని వాళ్లు అవునన్నా కాదన్నా ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిని శిలాశాసనుమని యాగంటి వెల్లడించారు.. జగన్ రెడ్డి ఎన్ని రివర్స్ డ్రామాలు ఆడినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, తమ కలల రాజధాని సాకారమవుతుందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని యాగంటి మల్లికార్జున రావు స్పష్టం చేశారు.... దేవుళ్ళు పాలించిన అమరావతిని ఇంచ కూడా కూడా కదల్చలేరని జగన్మోహన్ రెడ్డి అమరావతి ని ఏమి చేయలేరని ఆంధ్ర రాష్ట్ర ఐదు కోట్ల ప్రజానీకం కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగం ఈ ఆంధ్ర రాష్ట్రం మరువదని 2029 ఎలక్షన్ లోపల అమరావతి కి లక్షల కోట్లు పెట్టుబడులు,విద్యాసంస్థలు, మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు, ఐటి కంపెనీలు, నేషనల్ హైవే రోడ్లు, రైల్వే కనెక్టివిటీ,, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంటివి పూర్తిస్థాయిలో అమరావతికి వస్తున్నాయని యాగంటి మల్లికార్జునరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిక్కకొండలు, బొట్టు కోటేశ్వరరావు, దుర్భాగుల ప్రసాదరావు, పిన్నంశెట్టి కృష్ణ, రఫీ, గుండాల శ్రీను, మస్తాన్ రావు, దుర్గారావు, తదుపరులు పాల్గొన్నారు...

## పార్టీ ఫిరాయింపుల గురించి టిఆర్ఎస్ పార్టీ వీడింది నీవే మాట్లాడాలి. అవకాశవాద రాజకీయాలు మానేసి ప్రజా అవసరాల గురించి ఆలోచిస్తే డివిజన్ అభివృద్ధి చెందుతుంది:హరీష్ గౌడ్



రాజేంద్రనగర్,సెప్టెంబర్14(నేటి శుభోదయ):నీకు ఎలాంటి గుర్తింపు లేనప్పుడు టిఆర్ఎస్ పార్టీ చేరదీసి కార్పొరేటర్ గిరి అప్పగిస్తే నత్తింట్లో ముంచి పార్టీ ఫిరాయించి బిజెపి పార్టీలో చేరింది మాకు తెలియదనుకుంటావా తోకల శ్రీనివాస్ రెడ్డి అవి గుర్తుపెట్టుకుంటే మంచిదని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ హెచ్చరించారు.అంతేకాకుండా ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధితో పాటుగా జంట నగరాల తాగునీటి అవసరాలను తీర్చడానికి మంచినీటి కోసం దాదాపు 7360 కోట్లతో ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ జలాశయాలను గోదావరి నీటితో నింపడం ద్వారా జంట నగరాల దాహార్తిని తీర్చేందుకు ఒక నూతన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇదే ఎమ్మెల్యే ప్రజా అవసరాల పట్ల ఉన్న అవగాహన,చిత్తశుద్ధికి నిదర్శనం.ఇది కేవలం ప్రభుత్వం ద్వారానే సాధ్యం అనే ఉద్దేశంతో ప్రజా అవసరాల దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే,ముఖ్యమంత్రికి సహకరించడం జరిగిందన్నారు.విద్యా రంగ అభివృద్ధి కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంచిరేవులలో 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన పాఠశాల,రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం 438 కోట్లతో ఇటీవలే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం,అనేక ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలోనే ఎక్కువ నిధులు మంజూరు చేసిన నియోజకవర్గంగా రాజేంద్రనగర్ నిలిచిందనడంలో సందేహం లేదు.నూతన హైకోర్టు భవనాన్ని కూడా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నెలకొల్పాలనుకోవడం వెనుక ఎమ్మెల్యే పాత్ర ఎంత ఉంది,ఇన్ఫ్రాస్ట్రక్చర్ విషయంలో ఇప్పటికే వేల కోట్ల నూతన పనులు నియోజకవర్గము అంతట జరుగుతూ ఉన్నాయి.ఇటువంటి మహత్తర పనులు చేస్తున్న కారణం చేతనే వరుసగా నాలుగు సార్లు ప్రకాషన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం తరపున వరుసగా నాలుగు సార్లు గెలవడం జరిగింది.అది దృష్టిలో ఉంచుకొని నాయకులు విమర్శలు మానేసి ప్రజల మధ్య తిరిగితే ఎంతో కొంత లాభం చేకూరుతుందన్నారు.ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుల పేరుతో నోటికి వచ్చినట్టు మాట్లాడడం సరైన పద్ధతి కాదు.నీవు టిఆర్ఎస్ పార్టీ ఫిరాయించి బిజెపి పార్టీలో చేరి డివిజన్ కోసం ఎంత నిధులు తెచ్చినావు బహిర్గతం చేస్తే విని తరిస్తామని ఆయన హెచ్చరించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇదంతా ప్రజాప్రయోజనార్థం తప్ప ఎటువంటి స్వార్థం లేదని,ప్రజలందరికీ అర్థమవుతున్న కొంతమంది నాయకులకు చెవికి ఎక్కడం లేదు అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నల్లగొప్పుల హరీష్ గౌడ్ హెచ్చరించారు.కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి నువ్వు టిఆర్ఎస్ పార్టీ ఫిరాయించినంత మాత్రాన గురిగింజ కింద నలుపు ఇరగదని సామెత గుర్తుంటే నీ నోటితో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయించాడని రాదని ఆయన ఆకాశం వ్యక్తం చేశారు.

## విఆర్ 4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం మణికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్.




రాజేంద్రనగర్,సెప్టెంబర్14 (నేటి శుభోదయ): దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం ఎంతగానో దోహదపడుతుందని మణికొండ మునిసిపల్ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ తెలిపారు.ఆదివారం మణికొండ మున్సిపాలిటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విఆర్ 4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సేవ సంస్థ ఆధ్వర్యంలో శ్రీధర్ క్లినిక్ సమన్వయంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన దానికి ఈఎన్టీ డాక్టర్ జి.వి.ఎస్.రావు,జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస ఆదిత్యా,ఎముకల డాక్టర్ శశివర్ధన్,పంటి డాక్టర్ బి.శ్రీకాంత్,డాక్టర్ సునీత,సైక్రియాటిస్ట్ వినీల,అక్యూపంచర్ డాక్టర్ మనోహర్ ల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ప్రజా సంక్షేమనికి సామాజిక సేవ తత్పరులు ఎన్.ప్రభావతి, బి.శివరామకృష్ణ ల సంపర్ణ మద్దతు ఉందని డాక్టర్లు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపుగా 700 మంది ప్రజలు డాక్టర్ల సలహాలు పొంది మేనేజింగ్ ట్రస్ట్ అందే లక్ష్మణరావు చేతుల మీదుగా





ఉచితమందులను పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు సభ్యులు దిలీప్ కక్కడ్,తబ్రేజ్ హుస్సేన్,హరి హరనాథ్ రెడ్డి,తమ్మిశెట్టి రాజశేఖర్,మోహన్ కుమార్,సంగం శ్రీకాంత్ లతో పాటు డాక్టర్ వెంకట్ రెడ్డి,డాక్టర్ జాఫర్ లు శిబిరంలో భాగస్వాములై విచ్చేసిన ప్రజానీకానికి సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాల్టి మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి,సంగం కిరణ్,పురుషోత్తం,సీతారాం దాస్, జితేందర్,గంగాధర్ శాస్త్రి,శ్రవణ్, కాంతారావు,విజయ లక్ష్మి,రాంబాబు, యాలల కిరణ్,మిత్ర బృందాలతో కలసి వైద్య శిబిరంలో జయప్రదం చేశారని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు.

## ఈనెల 21న విజయవాడ ఎన్. ఏ. సి. కళ్యాణమండపంలో పి. ఎం. పి., ఆర్. ఎం. పి. ల సమావేశం



గుడివాడ, సెప్టెంబర్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఉమ్మడి కృష్ణాజిల్లా మూడు ఫెడరేషన్లలోని అందరు ఆర్ఎంపీ, పిఎంపి వైద్యుల సమావేశం ఈనెల 21వ తేదీ ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు విజయవాడ రమేష్ హాస్పిటల్ ఎదురు రోడ్డులోని ఎన్. ఏ. సి. కళ్యాణమండపంలో జరుగుతుందని నాయకులుకోలా వెంకటేశ్వరరావు, పోలన సురేష్ బాబు, సాగిరాజు ఉదయభాస్కరరాజు, గుదే నాగచేంద్రశేఖర్లు తెలిపారు. సమావేశానికి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమ ఆహ్వాన పత్రికను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కి జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ సలహాదారు లంకదాసరి ప్రసాదరావు నేతృత్వంలో గుడివాడ ఆర్ఎంపీ నాయకులైన కోలా వెంకటేశ్వరరావు, సాగిరాజు ఉదయభాస్కరరాజు, గుదే నాగ చంద్రశేఖర్ (నాని),పోలన సురేష్ బాబు, చల్లా చంద్రశేఖర రావు, మున్నంగి శ్రీనివాస్ కలిసి అందచేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఉచిత బస్సుపై మంత్రి మరోసారి సెటర్లు..
# సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా ఏపీ!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, అభివృద్ధిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థను వారసత్వంగా స్వీకరించి దేశానికి విశ్వగురువుగా మార్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రజల మనోభావాలకు అనుగుణంగా డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో అద్భుతంగా పని చేస్తోందని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల విధ్వంసకరమైన పాలన నుంచి రాష్ట్రాన్ని బయటకు తీయడమే కాకుండా, అభివృద్ధి- సంక్షేమాన్ని సమాంతరంగా అమలు చేస్తున్నామని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.దఅలాగే, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉన్న ఉచిత బస్సు సౌకర్యం వల్లే ఉదయం "మెరుపు కలలు" సినిమా వైజాగ్‌లో, మధ్యాహ్నం అనకాపల్లిలో "మేఘ సందేశం", సాయంత్రం రాజమండ్రిలో "కార్తీక దీపం" సీరియల్ చూసి తిరిగి ఇంటికి చేరుకునే అవకాశం కలుగుతోందని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. దివాళా స్థాయి నుంచి అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశానికి రోల్ మోడల్‌గా మారిందన్నారు. ఇకపై భౌగోళికంగా, రాజకీయంగా, సంస్థాగతంగా రాష్ట్రంలో బీజేపీని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.ద

## రాహుల్ గాంధీకి షాక్ ఇచ్చిన తేజస్వీ యాదవ్..



**హైదరాబాద్, :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్, ఆర్జేడీల "మహాఘటబంధన్" కూటమిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సీట్ల పంపకాల్లో ప్రతిష్టంభన నెలకొంది. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వీ యాదవ్, రాబోయే ఎన్నికల్లో 243 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. ముజఫర్‌పూర్ లోని కాంతిలో జరిగిన కార్యకర్తల ర్యాలీలో ఈ ప్రకటన చేశారు. ఇటీవల, రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ కలిసి బీహార్ వ్యాప్తంగా "ఓటర్ అధికార్ ర్యాలీ" నిర్వహించారు. రెండు పార్టీలు కూడా కలిసి సీట్లు పంచుకుంటాయని అంతా భావించారు. అయితే, సీట్ల పంపకాల్లో రెండు పార్టీల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. "మేము తిరిగి అధికారంలోకి వస్తాము. బీహార్‌లో 243 సీట్లలో పోటీ చేస్తాం" అని తేజస్వీ అన్నారు. ఇటీవల, బీహార్ సీఎం అభ్యర్థి ఎవరని ప్రశ్నించిన నేపథ్యంలో, రాహుల్ గాంధీ ప్రత్యక్షంగా సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. తాజా, కాంగ్రెస్‌పై ఒత్తిడి పెంచే ప్లాన్‌లో భాగంగా తేజస్వీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో, కాంగ్రెస్, వామపక్షాలు, ఆర్జేడీ సీట్ల పంపకాలపై చర్చల్లో నిమగ్నమై ఉన్నాయి. కాంగ్రెస్ ఎక్కువ సీట్లను కోరుతోంది. దీనిపై ఆర్జేడీ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

## 15 రోజుల పాటు ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు..
## రోజుకొక బహుమతి



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజు వేడుకలకు ఢిల్లీ ప్రభుత్వం భారీ ఎత్తున సన్నాహాలు చేస్తోంది. సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ పుట్టినరోజు నుండి రాజధానిలో 15 రోజుల పాటు పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి. త్యాగరాజు స్టేడియంలో జరిగే కార్యక్రమంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 15 కీలక ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, మౌలిక సదుపాయాలు తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఇతర మంత్రులు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవాలు ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన సన్నాహాలను సమీక్షించారు. వేడుకలలో ఢిల్లీ పౌరులకు ప్రతిరోజూ కొత్త బహుమతిని అందించనున్నామని ప్రకటించారు. ఇవి ఢిల్లీ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని, వీక్షిత్ ఢిల్లీ దార్శనికతను నెరవేర్చడంలో సహాయపడతాయని సీఎం రేఖా గుప్తా పేర్కొన్నారు. వీటిలో 101 ఆరోగ్య నిలయాలు, 150 డయాలసిస్ కేంద్రాలు, కొత్త హాస్పిటల్ బ్లాక్‌లు, అవయవ మార్పిడి, అవగాహన పోర్టల్ ప్రారంభం మొదలైనవి ఉండనున్నాయి. అలాగే ఢిల్లీ కంటోన్మెంట్‌లోని రాజ్‌పుతానా రైఫిల్స్ బేస్ సమీపంలో ఫుట్ ఓవర్‌బ్రిడ్జికి పునాది వేయడం, ఆటోమేటెడ్ మల్టీలెవల్ పార్కింగ్ వ్యవస్థలకు శ్రీకారం, గ్రీన్ ఎనర్జీ,పరిశుభ్రత విస్తరణ ప్రణాళికలు, నంగ్లీ సక్రవతిలో బయోగ్యాస్ ప్లాంట్, ఘోఘా డైరీలో బయోగ్యాస్ ప్లాంట్, యమునా యాక్షన్ ప్లాన్ అప్‌గ్రేడ్, మురుగునీటి నిర్వహణ ప్రాజెక్టులు మొదలైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. నరేలాలో కొత్త అగ్నిమాపక కేంద్రం, మండోలి జైలు సమీపంలో రూ. 65 కోట్ల గ్రిడ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఆరోగ్య సంరక్షణ , పారిశుధ్యం, విద్య, రవాణా, పునరుత్పాదక ఇంధనం వరకు మొత్తం 75 ప్రాజెక్టులు, పథకాలను 15 రోజుల పాటు జరిగే ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలలో భాగంగా ప్రారంభించనున్నారు.

## పార్టీ ఫిరాయింపులు.. దానం విషయంలో కీలక ట్విస్ట్!



హైదరాబాద్: తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో ట్విస్టుల మీద ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్.. పలువురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దీంతో, వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పారు. మరోవైపు.. ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మాత్రం బీఆర్ఎస్ నుంచి గెలిచినా కాంగ్రెస్‌లోనే ఉన్నట్టు తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తాజాగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ నుంచి ఇంకా నోటీసులు రాలేదు. స్పీకర్ నుంచి నోటీసులు వచ్చిన ఎమ్మెల్యేలు దానికి తగ్గట్టు సమాధానం ఇస్తున్నారు. నాకు నోటీసులు వచ్చాక లీగల్ ఒపీనియన్ తీసుకొని సమాధానం ఇస్తాను. ప్రస్తుతానికి తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దానం నాగేందర్ పేరు ప్రముఖంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ గుర్తు మీద లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయడంతో దానంపై వేటు పడటం ఖాయమన్న టాక్ బలంగా వినిపిస్తోంది. ఇప్పటికీ ఆయన స్పీకర్ నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడానికి ఇదే ప్రధాన కారణమన్న చర్చ జరుగుతోంది. దీంతో దానం నాగేందర్ అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ ఆ స్థానానికి రాజీనామా చేస్తానని పట్టుపడుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్ సెగ్మెంట్‌కు రాజీనామా చేసి.. ఇప్పటికే ఖాళీ అయిన జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేస్తానని కోరుతున్నారనే చర్చ నడుస్తోంది. అయితే జూబ్లీహిల్స్ బరిలో ఎవరిని నిలిపితే బాగుంటుందని.. అభ్యర్థి ఎంపిక కోసం హైకమాండ్ సర్వేల మీద సర్వేలు చేయిస్తురని సమాచారం. ఇక, ఏ సర్వేలో కూడా టికెట్ రేసులో ఉన్న నేతలు బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి కూడా లేదని రిపోర్ట్ వచ్చిందని తెలుస్తోంది.

# యూరియా కొరత పాలకుల సృష్టి!



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యూరియా కొరత వల్ల రైతాంగం తీవ్ర అవస్థలు పడుతున్నారు. సేద్యానికి యూరియా కీలకంగా మారింది. పైరు ఎదుగుదలకు యూరియా తప్పనిసరిగా వేయాలి. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్ సేద్యం చివరి దశకు వచ్చింది ప్రారంభంలోనే పొలంపై యూరియా చల్లాలి. రైతులు ప్రాథమిక పరపతి సంఘాలకు, ఎరువుల షాపులకు వెళ్తే యూరియా లేదనే మాట వస్తున్నది. దాంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సకాలంలో యూరియా చల్లకపోతే దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం తెలంగాణ రైతాంగం రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్)వద్ద, ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారు. పనులు మానుకుని వర్షానికి, ఎండలకు తట్టుకుని క్యూ లైన్లలో నిలబడుతున్నారు. గంటల తరబడి నిలబడ లేక వరుసలో చెప్పులుపెట్టి సేద తీరుతున్నారు. తెలంగాణ కోటి 32 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనాగా ఉంది. అందులో 62.46 లక్షల ఎకరాల్లో వరి సేద్యం చేస్తున్నారు. 48.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. కంది 6.69 లక్షల, మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాల్లో రైతు సేద్యం ఉంది. ఈ ఖరీఫ్ సేద్యానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర 9.8 లక్షల యూరియా కేటాయించింది. 2025 ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. కేంద్రం నుంచి ఏప్రిల్ 1.70 లక్షల టన్నులు, మే 1.60 లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60 లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుండి రాష్ట్రానికి అత్యధిక శాతం యూరియా రావాల్సి ఉంది. సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది. దీంతో ఆగస్టు వరకు 1.69 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రామగుండం ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయక పోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. రెండు ప్రభుత్వాలు ఫ్యాక్టరీని పట్టించుకోలేదు. యూరియా కొరత తీవ్రమైన తర్వాత మాత్రమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఎక్కువగా దొడ్డ యూరియాను రైతులు వినియోగిస్తారు. దొడ్డ యూరియాను ఎప్పుడూ అధికారులు ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. నేడు పిఎసి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) లకే కాకుండా ఇతర సంస్థలకు కూడా కేటాయిస్తున్నారు. జిల్లాలకు వచ్చే యూరియాలో 60% పిఎసి ఎస్‌లకు, 40% ఆయా కంపెనీల ఏజన్సీలు కలిగిన ప్రైవేట్ సంస్థలకూ కేటాయిస్తున్నారు. ఫలితంగా పిఏసిఎస్ లకు రావాల్సిన యూరియా తగ్గి రైతులకు సరిపోను యూరియా లభించటం లేదు. అగ్రి రైతు సేవా కేంద్రం, ఎన్‌డిసిఎం ఎస్ (డిస్ట్రిక్ కస్టమర్ మేనేజ్ మెంట్ సిస్టమ్) ఫార్మర్ ప్రొక్యూర్‌మెంట్ ఆర్గనైజేషన్‌లలో యూరియా కొనుగోలుతోపాటు ఇతర పురుగు మందులను లింక్ పెట్టి విక్రయిస్తున్నారు. ఇది రైతుకు అదనపు ఆర్థిక భారంగా మారింది. ప్రతి సారి కంటెయినర్ రాగానే ఒక్కో షాపు నుంచి 15 నుంచి 20 వేలు తీసుకుని వారికే అధికారులు కేటాయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 8.21 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. గత సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. 2024 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297 టన్నులు సరఫరా కాగా, ఈ సంవత్సరం 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండి సరఫరా జరిగింది. తగ్గింపు 96 వేల టన్నులకు పైగా ఉంది. ఆగస్టుకి లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది 49,485 టన్నులు మాత్రమే. తాజా 53 వేల మెట్రిక్ టన్నులు అదనంగా కేటాయించినట్లు కూటమి ప్రభుత్వ చెప్పటం దాని వంచనకు నిదర్శనం. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53 వేల టన్నులు కేంద్రం విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడ. 53 వేల కేటాయింపుల్లో కూడా కాకినాడ పోర్టు నుండి 17,293 టన్నులు దిగుమతి చేసుకోవటానికి మాత్రమే కేంద్రం జిఒ విడుదల చేసింది. మిగతా యూరియా విషయం కేంద్రం ప్రస్తావించలేదు. దేశవ్యాప్తంగా యూరియా కోత 10% ఉండగా, రాష్ట్రంలో 25%గా ఉంది. ఈ వాస్తవాన్ని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మరుగుపరుస్తున్నది. సెప్టెంబర్ 9 నాటికి 22 జిల్లాల్లో యూరియా కొరత ఏర్పడింది. ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండి కూడా రాష్ట్రానికి కావాల్సిన యూరియాను కేంద్రంనుంచి తెచ్చుకోలేకపోవటం చంద్రబాబు కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. దేశపాలకులు అధికారం చేపట్టి 78 సంవత్సరాలైనా వ్యవసాయ అవసరాలకు సరిపోను యూరియా ఉత్పత్తి చేయడంలో విఫలమయ్యారు. దేశంలో 32 యూనిట్లలో యూరియా ఉత్పత్తి జరుగుతున్నది. 2023- 24లో 283 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. ఇది దేశ అవసరాలకు సరిపోక లక్షల టన్నుల యూరియా దిగుమతి చేసుకుంటున్నాము. 2021 - 22లో 6.52 మిలియన్ డాలర్ల విలువైన 10.16 మిలియన్ టన్నుల యూరియా దిగుమతి అయ్యింది. 2022- 23లో 10 మిలియన్ టన్నులు, 2023 -24లో 7 మిలియన్ టన్నుల యూరియా మోడీ ప్రభుత్వం దిగుమతి చేసుకుంది. ప్రధానంగా చైనా, సౌదీ అరేబియా, ఒమన్, ఈజిప్టు, ఉక్రెయిన్, ఖతార్ నుండి దిగుమతి జరుగుతున్నది. యూరియా సబ్సిడీని తగ్గించుకునేందుకు మోడీ ప్రభుత్వం యూరియాను 10% తగ్గుదలను సృష్టించింది. ఈ సంవత్సరం చైనా నుండి యూరియా దిగుమతి జరగలేదు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ఆగస్టు 1,2025 నాటికి దేశంలో 37.19లక్షల టన్నుల యూరియా నిల్వఉంది. గత సంవత్సరం కన్నా 49.24 లక్షల టన్నులు తక్కువ. ఉత్పత్తి, నిల్వతగ్గటంతో రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కేటాయింపుల్లో మోడీ ప్రభుత్వం తగ్గింపులు చేస్తున్నది. దాని ఫలితమే తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని రైతాంగం గ్రహించి, రైతులకు కావాల్సిన యూరియా తక్షణమే సప్లయ్ చేయాలని, కొత్త యూరియా యూనిట్లను నెలకొల్పి యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని, ప్రైవేట్ సంస్థలకు యూరియా కేటాయింపులు చేయరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉద్యమ బాటపట్టాలి.

# పాలకుల అవినీతే అసలు కారణం



నేపాల్‌లో గత మూడు రోజుల క్రితం జరిగిన ఘటనలు మొత్తం ప్రపంచాన్ని కలవరపరుస్తున్నాయి. శాంతియుత ప్రదర్శన హింసాయుతంగా మారడం, కాల్పులు జరగడం, మరోసటి రోజు అది ఖాట్మండులోని అతి ముఖ్యమైన భవనాలు, వ్యాపార, మీడియా సంస్థలు సైతం అగ్గికి ఆహుతి అవడం అందరినీ ఆశ్చర్యపరిచింది ఆందోళన కలిగించింది. నేపాల్‌లో చెలరేగిన హింస యువతరం, కోపానికి, అసంతృప్తి నుంచి పుట్టిందని అందరం భావిస్తున్నాం. అయితే ఇది పైకి కనిపించే అంశమే. యువతరం తాము ఆవేశాన్ని ఒక నిరసన ప్రదర్శన వ్యక్తం చేయాలనుకున్న మాట వాస్తవమే. కానీ కాల్పులు విద్యార్థులు, యువకుల మరణం, దాని పర్యవసానంగా చెలరేగిని హింస, ధ్వంసం, దౌర్జన్యం, లూటీలు, దాడులు యువతరం ఊహించ లేదు. అదే నిజమైతే అది ఎలా జరిగింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. నేపాల్‌లో నెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఈ రోజు జరిగిన దుస్సంఘటనకు కారణం. నేపాల్ పరిమిత వనరులున్న చిన్నదేశం. నేపాల్‌లో మూడు భాగాలున్నాయి. ఒకటి మంచు పర్వతాలతో ఉన్న హిమాలి ప్రాంతం. రెండోది పహడిశా పిలువబడే పర్వత ప్రాంతం. మూడోది భారత భూభాగంతో కలిసి ఉన్న మైదాన ప్రాంతం. దీన్ని మదేశి అని గానీ, తరాయి అని గానీ పిలుస్తారు. హిమాలి ప్రాంతంలో ఎక్కువగా బౌద్ధులు, కొన్ని ఆదివాసీ తెగలు, దళిత జాతులుంటాయి. ఈ ప్రాంతం విస్తీర్ణం కలిగి ఉన్నప్పటికీ, ఉపాధికి పనికి వచ్చే వనరులు తక్కువ. రెండోది పహడి ప్రాంతం ఇది నేపాల్‌లో మధ్య భాగం. దేశ రాజధాని ఖాట్మండు ఇక్కడే ఉంది. ఈ ప్రాంతం నేపాల్‌కు గుండె కాయ. ఈ దేశంలోని బ్రాహ్మణ, క్షత్రియ, ఇతర సంపన్న వర్గాలు ఈ ప్రాంతలలోనే వుంటాయి. మూడోదైన మదేశి ప్రాంతం భారతలో ఉన్న సామాజిక చరిత్రకు దర్శనమిస్తుంది. ఈ నేపాల్‌లో హిందూ మత సాంప్రదాయుత ప్రధాన పాత్ర వహిస్తాయి. ఆ తరువాత 10 శాతంగా బౌద్ధులు వస్తారు. అయితే భారతదేశంలో ఉన్న స్థితిగతులే ఇక్కడ ఉంటాయి. గత ముప్పై, నలభై ఏళ్ళలో చదువుకున్న వాళ్ళ సంఖ్య పెరిగింది. ఆధునికి సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యేకించి ఇంటర్నెట్, సోషల్ మిడియా ఉపయోగం బాగా పెరిగింది. కానీ ఉద్యోగాలు లేవు. ఉపాధి అవకాశాలు తక్కువ. నిరుద్యోగం మరెన్నడు లేనంతగా పెరిగిపోయింది. 2022 23 లెక్కల ప్రకారం 15 సంవత్సరాలు నుంచి 44 సంవత్సరాల వయస్సు వరకు నిరుద్యోగుల శాతం 34.2 అంటే ఎంత తీవ్రంగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో పేద కుటుంబాలలో నుంచి వచ్చిన వాళ్ల నిరుద్యోగాల శాతం ఎక్కువ. పేదలు 17.2 శాతం నిరుద్యోగులుగా ఉంటే, ధనికులు 8.5 శాతం మాత్రమే. పాఠశాల స్థాయిలో విద్యను పొందిన వాళ్ళలో 18.2 శాతం ఉంటే, గ్రాడ్యుయేట్స్‌గా ఉన్న వాళ్ళలో 6.3 శాతం మాత్రమే. ఖాట్మండు లోయ 7.6 శాతం నిరుద్యోగులుంటే , గ్రామీణ ప్రాంతాల్లో నుంచి ఆ శాతం 20. దీని పర్యవసానంగా నేపాల్ నుంచి వలస వెళు తున్న వాళ్ళ సంఖ్య కూడా చాలా పెరిగింది. 1995-96లో 13.5 శాతం ఉంటే, అది 202223 వచ్చే సరికి దాదాపు మూడింతలు పెరిగి 37.1 శాతంగా మారింది. ఇది కూడా ఖట్మండు లోయలో 8.7 శాతం అంటే, గ్రామీణ ప్రాంతాల్లో 56 శాతం మగవాళ్ళ బయట దేశాలకు వలస వెళుతున్నారు. పేదరికంలో ఉన్న వాళ్లు దాదాపు 42 శాతంగా ఉన్నారు. వీటిన్నింటికి కారణాలలో ఒకటైన ఆర్థిక వ్యవస్థ బలమైనది కాదు. నేపాల్‌లో వ్యవసాయ యోగ్యమైన భూమి కేవలం 20 శాతం మాత్రమే. వ్యవసాయంతోపాటు వాళ్ళ ఆర్థిక వనరులు, జల విద్యుత్ ఉత్పాదన, వస్త్ర పరిశ్రమ, ఇతర చిన్నచిన్న వస్తు ఉత్పత్తులు. దానితోపాటు పర్యాటకం. అయితే జనాభా కూడా 2024 ప్రకారం దాదాపు 3 కోట్లు. ఇటీవల నేపాల్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత్వం వల్ల అంటే 1990 నుండి ఇప్పటి వరకు 26 సార్లు ప్రభుత్వాలు మారిపోయాయి. దీనితో కూడా ప్రభుత్వాలకు సరైన సమయం చిక్కలేదు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు చూపిన శ్రద్ధ కూడా తక్కువ. ఈ కారణాల వల్ల ప్రజల్లో ఒక అసంతృప్తి పెరిగింది. దీనికి తోడు ఇటీవల మరొక ధోరణి బయటకు వచ్చింది. చాలా ఉద్యమాలు ప్రత్యేకించి మావోయిస్టు సాయుధ పోరాటాల అనంతరం ప్రజాస్వామ్య రాజ్యాంగాని ఏర్పరచుకోవడానికి నేపాల్ ప్రజలు ప్రయత్నించారు. అది 2015, సెప్టెంబరు 20వ తేదిన ఆమోదించుకున్నారు. భారత రాజ్యాంగం స్ఫూర్తితో అనేక అంశాలను అందులో పొందుపర్చుకున్నారు. అయితే ప్రభుత్వాల వైఫల్యం వల్ల ఇటీవల ప్రజాస్వామ్య వ్యవస్థ విఫలమైందని, రాజు ప్రధాన అధిపతిగా ఉండే రాచరికమే మేలనే ఉద్యమం మొదలైంది. అంతేకాకుండా, నేపాల్‌ను సెక్యులర్ దేశంగా కాకుండ హిందూ దేశంగా ప్రకటించాలనే నినాదం ఊపందుకున్నది. ఈ ఉద్యమం వెనుక రాజు కుటుంబం, సైన్యంలోని ప్రధాన అధికారులందరూ ఉన్నారని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనం జెన్ జెడి ఉద్యమాన్ని పరిశీలించాలి. యువతరం గత కొంత కాలంగా ప్రభుత్వాధినేతలు, ప్రత్యేకించి రాజకీయ పార్టీల అధినేతల అవినీతి పెరిగిపోయిందని, వాళ్ళ విలాసవంతమైన జీవితాలు అనుభవిస్తుంటే, తాము నిరుద్యోగంతో దుర్భర జీవితాలను గడుపుతున్నామని భావన పెరిగింది. ఈ సందర్భంలోనే ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకున్నది. గత సంవత్సరం నేపాల్ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సోషల్ మీడియా ప్లాట్ ఫారంలన్నీ విధిగా దేశంలో రిజిష్టర్ చేసుకోవాలని, ఒక బాధ్యత కలిగిన అధికారిని నియమించాలని, ఏవైనా ఫిర్యాదులుంటే ఆ అధికారి పరిష్కరించే కర్తవ్యం ఉండాలని ప్రభుత్వం అన్ని కంపెనీలకు ఆగస్టు 28వ తేదిని ఒక నోటీసు పంపింది. అయితే చాలా సంస్థలు, కంపెనీలు ప్రభుత్వ నోటీసును పట్టించుకోలేదు. అందులో ప్రధానమైన వాట్సాప్, ఫెస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం కూడా ప్రభుత్వ నోటీసుకు స్పందించలేదు. వారం రోజుల గడువు ముగియడంతో దరఖాస్తు చేసుకోని సంస్థలన్నింటినీ ప్రభుత్వం నిషేధించింది. అయితే టిక్ టాక్, వైబర్, వింబజ్, విట్క్, పాపో లైవ్ లాంటి సంస్థలు స్పందించి దరఖాస్తు చేసుకున్నందున వాటికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే సెప్టెంబర్ 4వ తేది నుంచి వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వేదికలను నిషేధించారు. ఇది ఖాట్మండు ప్రజలను, ప్రత్యేకించి యువతరాన్ని తీవ్రంగా కలవర పరిచింది. ఆవేశపరిచింది. ఎందుకంటే, వ్యాపారం, వ్యవహారం, స్నేహం, ప్రేమ, చదువు అన్ని కూడా వాటి ద్వారానే నడుస్తున్నాయి. నేపాల్‌లో ఫేస్‌బుక్‌ను ఒక కోటి ముప్పై అయిదు లక్షల మంది వినియోగిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంను ముప్పైఆరు లక్షల మంది వాడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం మీద ఉన్న కోసం, రెండో వైపు సోషల్ మీడియా నిషేధంతో కట్టలు తెంచుకుంది. దీనికి 'హమి నేపాల్' అనే సంస్థ స్పందించి సెప్టెంబర్ 8న నిరసన ప్రదర్శన చేయాలని పిలుపు నిచ్చింది. నిషేధం కాకుండా మిగిలిన టిక్‌టాక్ లాంటి వేదికల ద్వారా సెప్టెంబర్ 8న ప్రదర్శనకు పిలుపునిచ్చారు. ప్రదర్శన శాంతియుతంగా చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకే పాఠశాలలు, కళాశాలల నుండి తమ స్కూల్ డ్రెస్‌లు వేసుకొని వచ్చారు. అయితే దీనిని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకునే శక్తులు ప్రత్యేకించి రాజును వెనక్కు తీసుకురావాలనే శక్తులు రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ ఈ ప్రదర్శనకు మద్దతు పలికాయి. తమ నేతలను ఇందులో భాగస్వాములయ్యేటట్టు చేశారు. దీనితో శాంతియుతంగా జరగాల్సిన ప్రదర్శన దౌర్జన్యంగా మారడం, పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడం ఇరవైమంది విద్యార్థులు మరణించడం, విద్రోహశక్తులకు మరింత బలాన్ని ఇచ్చాయి. తెల్లవారి అంటే సెప్టెంబర్ 9వ తేదిన మరింత విధ్వంసం జరిగింది. చాలా స్పష్టమైన లక్షాలతో భవనాలను తగులబెట్టారు. కంటెపుర్ అనే మీడియా హౌస్‌ను కూడా తగులబెట్టారు. తదనంతరం పరిస్థితులు మనం చూశాం. అయితే నేపాల్‌లో సామాజిక, ఆర్థిక పరిస్థితుల మీద దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం వాటిని నిర్వహిస్తున్న పార్టీలు అవినీతికి పాల్పడుతున్నాయి. ప్రస్తుతం ఏర్పడబోయే తాత్కాలిక ప్రభుత్వ మళ్ళీ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడడానికి దోహదం చేస్తుందని ఆశిద్దాం. కానీ సైన్యం, రాజకుటుంబం, ఇతర మతతత్వశక్తులు నేపాల్‌ను భవిష్యత్‌లో కూడా అల్లకల్లోలం చేసే అవకాశముంది. నేపాల్‌లోని ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు వాటిని ఎదుర్కోవడానికి ఎటువంటి విధానాలు అవలంబిస్తారో వేచిచూడాలి.

# వెనెజువెలాపై యుద్ధ మేఘాలు



ప్రపంచ దేశాల బలహీనతలను ఆసరా చేసుకుని వాటిని పాదాక్రాంతం చేయడం, అక్కడ ఉన్న సహజ వనరులను కొల్లగొట్టడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తుత అజెండాగా మారింది. గత కొన్నాళ్లుగా జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తే నియంతగా ట్రంప్ దురాక్రమణ చర్యలకు పాల్పడుతున్నారని స్పష్టమవుతోంది. పనామా కాలువ, గ్రీన్‌ల్యాండ్, ఉక్రెయిన్ తమకు దాసోహం అయ్యేలా ట్రంప్ ఎత్తుగడలు ఫలింపచేసుకున్నారు. ఆయా దేశాల్లో ఉండే, రేర్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు), చమురు, గ్యాస్ నిక్షేపాలను కొల్లగొట్టే ప్రణాళికలను రూపొందించుకున్నారు. ఇప్పుడు తాజాగా వెనెజువెలా దేశంపై దండెత్తడానికి సమర సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు కరేబియన్ సముద్రంలో భారీఎత్తున యుద్ధనౌకలు, జలాంతర్గాములు, ఫైటర్‌జెట్‌లు మోహరించి ఉన్నాయి. యుద్ధ మేఘాలు కమ్ముకొస్తున్నాయని పసిగట్టిన వెజెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురో కూడా యుద్ధాన్ని ఎదుర్కోడానికి సర్వసన్నాహాలు చేస్తున్నారు. భారీ సంఖ్యలో లక్షలాది మంది పౌరులను సైన్యంలో చేర్చుకుంటున్నారు. దాదాపు 80 లక్షల మంది పౌరులను యుద్ధానికి సిద్ధం చేసినట్టు ప్రకటించారు. దాదాపు 25 వేల మంది సైనికులను కొలంబియా సరిహద్దులకు, చమురు శుద్ధి కర్మాగారాల ప్రాంతాలకు, సముద్ర తీరానికి తరలించడమే కాకుండా దేశవ్యాప్తంగా డ్రోన్ల ఎగురవేయడంపై ఆంక్షలు విధించారు. దేశంలో అమెరికా వ్యతిరేక భావనలను ముందుకు తేవడంతోపాటు పరిసర దేశాల మద్దతు పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాతో పోలిస్తే వెనెజువెలా సైన్యం చాలా చిన్నది. 1,23,000 మంది సైనికులు, 8 మంది రిజర్విస్టులు, 2,20,000 మంది పౌర సైన్యం ఉంది. గతంలో మిత్రదేశంగా ఉన్న సమయంలో వెనెజువెలాకు అమెరికా నాల్గవతరం ఎఫ్16 యుద్ధ విమానాలను సరఫరా చేసింది. సుఖోయ్ 30, 1980 నాటి ఎఫ్16, ఇరాన్ డ్రోన్లు ఉన్నాయి. మొత్తం 229 యుద్ధ విమానాలున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక ఆయుధ నిల్వలు కలిగిన అమెరికా వద్ద వివిధ రకాల 13,000 విమానాలు ఉన్నాయి. చైనా, రష్యాతో సంబంధాలున్నా అవి ఎంతవరకు వెనెజువెలాను ఆదుకుంటాయో చెప్పలేం. అయితే మదురో ప్రభుత్వాన్ని కూల్చడం తమ లక్ష్యం కాదని, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టడానికే భారీ సన్నాహాలు చేస్తున్నామని ట్రంప్ ప్రభుత్వం నమ్మించడానికి ప్రయత్నిస్తోంది. కానీ వెనెజువెలా నుంచి అమెరికాను మాదకద్రవ్యాలు ముంచెత్తుతున్నాయని ట్రంప్ చెబుతున్నారు. మాదకద్రవ్యాల ముఠాలతో వెనిజువేలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆయనను పట్టించే సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.430 కోట్లు) బహుమతి ఇస్తామని ప్రకటించింది కూడా. కేవలం మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకోవడానికి యుద్ధ స్థాయిలో అమెరికా భారీ ఎత్తున యుద్ధనౌకలను, వేలాది మంది సేనలను రంగంలోకి దింపడం విస్మయం కలిగిస్తోంది. మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకుంటామన్న సాకుతో వెనెజువెలాలోని చమురు నిల్వలను కొల్లగొట్టడానికి ట్రంప్ పన్నిన పద్మవ్యూహమే ఇదంతా. స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ లెక్కల ప్రకారం 2021 నాటికి ఈ దేశంలో 48 వేల మిలియన్ టన్నుల చమురు నిల్వలు ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఇది సౌదీలో చమురు నిల్వల కంటే అత్యధికం. ప్రపంచం మొత్తం మీద చమురు నిల్వల్లో 17 శాతానికి సమానం. కానీ ప్రపంచ చమురు వ్యాపారంలో వెనెజువెలా వాటా కేవలం 0.8% మాత్రమే. అగ్రరాజ్యం అమెరికాతోపాటు కెనడా, ఐరోపా సమాఖ్య తదితర దేశాలు కలిసి 350 ఆంక్షలు విధించడమే దీనికి కారణం. అయితే అమెరికా ఎన్ని ఆంక్షలు పెట్టినా, చైనా భయపడకుండా వెనెజువెలాలో 212 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఆ దేశం ఉత్పత్తి చేసే చమురులో 90 శాతం బీజింగ్ కొనుగోలు చేస్తోంది. అంతేకాదు చమురు క్షేత్రాల అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరం మరో బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించుకుంది. 2007 నుంచి చమురుపై రుణ ఒప్పందాలు చేసుకుని 50 బిలియన్ డాలర్లు అందించింది. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు కూడా వెనెజువెలా చమురు నిల్వలు మొత్తం కాజేయాలన్న తీరని ఆకాంక్ష వెలిబుచ్చారు. గతంలో కూడా మదురో ప్రభుత్వాన్ని కూల్చడానికి ట్రంప్ ప్రయత్నించారు. అయితే అప్పటి అమెరికా ప్రభుత్వంలోని అనేక మంత్రులు ట్రంప్ ఆలోచనలను వ్యతిరేకించారు. 1835లోనే స్వాతంత్ర్యం పొందిన వెనెజువేలా అమెరికా ఇంధన అవసరాలను మొదట్లో తీర్చ గలిగింది. 2006 నాటికే అమెరికాకు రోజుకు దాదాపు 1.4 మిలియన్ బారెల్స్ చమురు పంపేది. హ్యూగో చావెజ్ నేతృత్వంలో 1999లో సోషలిస్టు ప్రభుత్వం వెనెజువెలాలో అధికారంలోకి వచ్చిన తరువాత అమెరికాతో ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. చావెజ్ అనంతరం అధ్యక్షుడైన నికొలస్ మదురోను అధికారం నుంచి తప్పించి తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నిలబెట్టాలని ట్రంప్ పభుత్వం పన్నాగాలు పన్నుతోంది. శాంతి చర్చలకు మదురో సిద్ధమంటున్నా అమెరికా ముందుకు రావడం లేదు. దీన్ని బట్టి వెనెజువెలాను స్వాధీనం చేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం వేచి ఉంటోంది. కరేబియన్ సముద్ర జలాల ద్వారా మాదకద్రవ్యాలు రవాణా చేస్తున్నారని ఆరోపిస్తూ పడవలపై అమెరికా మిలిటరీ దాడులు చేస్తోంది. వాస్తవానికి అమెరికాలోనే 200 నుంచి 750 బిలియన్ డాలర్ల విలువైన మాదక ద్రవ్యాల విక్రమాలు జరుగుతున్నాయన్నది ఒక అంచనా. మరి అలాంటప్పుడు వెనెజువెలానే దోషిగా చిత్రిస్తూ అమెరికా కాలుదువ్వుతుండడం ఎంతవరకు సమంజసం?

నేటి శుభోదయ

సోమవారం - 15 - సెప్టెంబర్ - 2025

# డెంగ్యూ, మలేరియాలకు దివ్యౌషధం ఈ ఆకు..



లైఫ్ : శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడానికి లేదా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాదు అనేక వ్యాధులను నయం చేయడంలో కీలక పాత్రపోషిస్తుంది. ఇంతకీ ఏమిటి ఆ ఆకు అంటే..? తిప్పతీగ ఆకు.. అవును.. తిప్పతీగ ఆకు తీసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. అవేంటంటే..? తిప్పతీగ ఆకు.. దీనిని ఇంగ్లిష్ లో గిలోయ్ అంటారు. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఈ ఆకు డెంగ్యూ, మలేరియా, స్వైన్ ఫ్లూ మొదలైన వాటికి చాలాబాగా పనిచేస్తుంది. పచ్చి ఆకు తోపాటు, క్యాప్సూల్స్, జ్యూస్, పౌడర్ అన్నీ నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలోనూ, మధుమేహం లేదా ఆర్థరైటిస్ నుంచి బయటపడటానికి ఎంతో బాగా పనిచేస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి.

### మధుమేహం..

మధుమేహం విషయంలో కూడా తిప్పతీగ ఆకులు, కాండం లేదా వేరుతో కషాయాలను తయారు చేసుకుని తాగడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిని అద్భుతమైన రీతిలో నియంత్రిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా, అసాధారణమైన ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి..

ఆర్థరైటిస్‌లో తిప్పతీగ ఒక వరంలా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో దీనిని చేర్చుకోవడం ద్వారా కీళ్ల నొప్పుల సమస్యను కూడా



తగ్గించుకోవచ్చు. ఇందుకోసం ఎండబెట్టి పొడి చేసి రాత్రి వేడి పాలతో తాగి నిద్రిస్తే.. ఇది మీ నిద్రను మెరుగుపరచడమే కాకుండా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

### జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది..

రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో తిప్పతీగకు పోటీ లేదు. దీనిని తీసుకోవడం ద్వారా గ్యాస్, అసిడిటీ , మలబద్ధకం వంటి సమస్యలు రాకుండాచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తిప్పతీగ ఆకుల రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తికి అపారమైన ప్రయోజనాలు లభిస్తాయి.

### ఒత్తిడికి..

తిప్పతీగ తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. అంతేకాదు ఇది ఒత్తిడిని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. టాక్సిన్స్ తొలగిపోయిన తర్వాత, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగితుంది. ఇలాంటి కచ్చితమైన ఆరోగ్య సమాచారాన్ని అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందించే మరిన్ని విషయాలను మీరు తెలుసుకోవాలంటే సాక్షి లైఫ్ ను ఫాలో అవ్వండి..

## health

### డ్రాగన్ పండులో ఉండే మ్యాజిక్ తెలిస్తే నమ్మలేనిఆరోగ్య ప్రయోజనాలు



డ్రాగన్ పండు చూడటానికి పింకు రంగులో కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశంలో కూడా విపరీతంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా యూఎస్, కరేబియన్, ఆస్ట్రేలియా, వియత్నం, థాయిలాండ్, మలేషియా దేశంలో ఇది పండుతుంది. డ్రాగన్ ఫ్రూట్ మన డైట్ లో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. అంతేకాదు ఇమ్యూనిటీ కూడా బూస్ట్ ఇస్తుంది. రెగ్యులర్గా మన డైట్ డ్రాగన్ చేర్చుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇమ్యూనిటీ లెవెల్స్ కూడా పెరుగుతాయి. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి సహాయం ఉత్పత్తికి తోడ్పడుతుంది. డ్రాగన్ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, బెటాలైన్, ఫెనోలిక్ కాంపౌండ్, విటమిన్ సి డ్రాగన్ ఫ్రూట్ ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ నివారించి సెల్ డ్యామేజ్ కాకుండా ఇది సహాయపడుతుంది. ప్రాణాంతక గుండె, కాన్సర్ సమస్యలు రాకుండా ఇది కాపాడుతుంది. డ్రాగన్ పండులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి ఆరోగ్య కరమైన పేగు బ్యాక్టీరియా సహాయపడుతుంది. కొన్ని నివేదికల ప్రకారం డ్రాగన్ పండు తీసుకోవడం వల్ల కడుపు సమస్యలు తగ్గిపోతాయి. డ్రాగన్ పండు ఇమ్యూనిటీ పోస్టు ఇస్తుంది. తద్వారా సీజనల్ జబ్బులు రాకుండా ఉంటాయి. హానికర బ్యాక్టీరియా పెరగకుండా ఫంగల్ పెరుగుదలకు నివారిణిగా ఇది పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేయడం వల్ల సీజనల్ జబ్బులు బారిన పడకుండా ఉంటారు. అంతేకాదు డ్రాగన్ పండులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులోనే మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మంట నొప్పుల సమస్య కూడా రాదు.

# 'విటమిన్ సి ' రామ రక్ష

శక్తిమంతమైన సూక్ష్మపోషకాల్లో విటమిన్ సి ఒకటి. ఇది శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటుంది. చర్మం, కండర బంధనాలు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి అత్యవసరమైన కొలాజెన్ ప్రొటీన్ తయారీ.. గాయాలు, గాయాలతో తలెత్తే మచ్చలు మానటం.. ఎముకలు, మృదులాస్థి, దంతాల బలోపేతం.. శాకాహారం నుంచి ఐరన్ శోషణ వంటివన్నీ దీని చలవే. ఇంతటి మహా పోషకం కాబట్టే ఆరోగ్య సంరక్షణలో దీనికి అంత ప్రాధాన్యం. దీనిపై అపోహలకూ కొదవలేదు. మాత్రల రూపంలో పెద్దమొత్తంలో తీసుకోవాలని భావించేవారు ఎందరో. ఇందులో నిజమెంత? మన శరీరం విటమిన్ సి తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఎంత అవసరమనేది వయసు, లింగ భేదం, జీవిత దశలను బట్టి ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి వంటి వాటిని బట్టి కొందరికి ఎక్కువ, తక్కువ అవసరమవ్వచ్చు. పెద్దవారిలో (19 ఏళ్లు పైబడిన) మగవారికి 90 ఎంజీ, ఆడవారికి 75 ఎంజీ, గర్భిణులకు 85 ఎంజీ, పాలిచ్చే తల్లులకు 120 ఎంజీ అవసరం. (పొగతారేవారైతే మామూలు వాళ్ల కన్నా 35 ఎంజీ అదనంగా తీసుకోవాలి)

### ఇలా మేలు చేస్తుంది

సహజ రక్షణ వ్యవస్థలను మెరుగు పరచటం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావటానికి.. అది సక్రమంగా, సమర్థంగా పనిచేయటంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ కణాల మధ్య సమాచార ప్రసారానికి తోడ్పడే సమాచార వాహకాల తయారీకీ సాయం చేస్తుంది. కొందరికి వయసు మీద పడుతున్నకొద్దీ కంట్లోని మాక్యులా క్షీణిస్తుంటుంది (ఏఎండీ). ఆహార రూపంలో విటమిన్ సి తీసుంటే ఇది ముదిరే వేగం తగ్గుతున్నట్టు తేలింది. పెద్దమొత్తంలో విటమిన్ సితో శుక్లాల ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది గానీ మాత్రలతో మిశ్రమ ఫలితాలే కనిపించాయి. విటమిన్ సి అత్యంత శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ కూడా. విచ్చలవిడిగా సంచరిస్తూ కణాలు, కణజాలాలను దెబ్బతీసే విశృంఖల కణాలనూ నిలువరిస్తుంది. ఇలా క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది. అలాగని మాత్రలు వేసుకుంటే చాలనుకుంటున్నారేమో. ఒక్క విటమిన్ సి మాత్రలతో అంత ఉపయోగమేమీ ఉండదు.

### అతిగా తీసుకోవద్దు

సాధారణంగా విటమిన్ సి సురక్షితమైందే. కానీ అతిగా.. అంటే రోజుకు 2,000 ఎంజీ కన్నా ఎక్కువగా తీసుకుంటే శరీరం శోషించుకోలేదు. ఫలితంగా విరేచనాలు, వికారం, కడుపు నొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తొచ్చు. అరుదుగా.. ముఖ్యంగా కిడ్నీ జబ్బులతో బాధపడేవారికి కిడ్నీ రాళ్లు ఏర్పడొచ్చు. గర్భిణులు మరీ ఎక్కువగా తీసుకుంటే పుట్టిన తర్వాత పిల్లల్లో విటమిన్ సి మోతాదుల మీద ప్రభావం చూపొచ్చు.

### అపోహలు వద్దు

విటమిన్ సి జలుబును నివారిస్తుందని, ఒకవేళ జలుబైనా త్వరగా తగ్గేలా చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇదేమంత నిజం కాదని




పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ విటమిన్ సి తీసుకోవటం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తగ్గుతున్న దాఖలాలు కనిపించలేదు. జలుబుతో బాధపడే రోజులను, తీవ్రతను కొంతవరకు తగ్గిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల జలుబు నివారణకు ప్రత్యేకించి విటమిన్ సి మాత్రలు వాడాల్సిన పనేమీ లేదు. ఆహారం ద్వారా తగినంత లభించేలా చూసుకుంటే చాలు. అధిక రక్తపోటు, గుండెజబ్బును విటమిన్ సి తగ్గిస్తుందనేది మరికొందరి నమ్మకం. విటమిన్ సి, గుండె ఆరోగ్యం మధ్య సంబంధం ఉంటున్నట్టు స్పష్టంగా బయటపడలేదు. దీన్ని పెద్దమొత్తంలో.. ముఖ్యంగా పండ్లు, కూరగాయల ద్వారా తీసుకుంటే గుండె జబ్బు, పక్షవాతం ముప్పు తగ్గుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలే దీనికి కారణం. అయితే గుండెజబ్బు తగ్గటం, నివారణలో విటమిన్ సి మాత్రలతో పెద్దగా ప్రయోజనాలు కనిపించటం లేదని ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి.

### వీటిల్లో దండిగా

గోబీపువ్వు, బ్రోకలీ, పచ్చి మిరప, క్యాప్సికం, క్యాబేజీ, బంగాళాదుంప, చిలగడ దుంప, టమోటా, పాలకూర, నిమ్మకాయ, ఉసిరి వంటి వాటిల్లో విటమిన్ సి దండిగా ఉంటుంది. పండ్ల విషయానికి వస్తే బత్తాయి, నారింజ, జామ, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ, కివీ వంటి వాటిల్లో బాగా లభిస్తుంది. కూరగాయలను వండితే.. ముఖ్యంగా నీటిలో మరిగిస్తే విటమిన్ సి మోతాదులు తగ్గుతాయి. అందువల్ల ఆవిరి మీద గానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో గానీ ఉడికించటం మంచిది. మరీ ఎక్కువకాలం నిల్వ ఉంచినా, వెలుతురు సోకినా విటమిన్ సి క్షీణించే అవకాశముంది.

# ఈ షాట్ తాగితే చాలు.. గుండె అర్టెరీ బ్లాక్ అయ్యే ఛాన్సే లేదు..!



అర్టెరీ బ్లాక్ అవ్వడం వల్ల గుండెపోటు సమస్యలు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యలు వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా అర్టెరీ బ్లాక్ అనేది మనకు ముందుగా తెలియకుండా ఉంటుంది. ఒకేసారి హఠాత్తుగా సంభవించడంతో ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే గుండె ప్రమాదాలు రాకుండా ఉండటానికి మన డైట్ లో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అర్టెరీ గోడలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పసుపులో ఉండే కర్క్యుమీన్ నొప్పుల



సమస్యలను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే రెండిటిని కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి

### కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది..

ఉసిరి పసుపు కలిపిన షాట్ తీసుకోవటం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తద్వారా అర్టెరీ బ్లాక్ కాకుండా ఉంటుంది. ట్రై గ్లైజరైడ్స్ స్థాయిలను తగ్గిస్తుంది. పసుపు మంట సమస్యను తగ్గించేస్తుంది. రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. ఈ షాట్ తీసుకోవడం వల్ల బిపి అదుపులో ఉండి రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. స్ట్రెస్ మంచి ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆ రక్తనాళాలు నీరసించిపోతాయి. అయితే ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరి గుణాలు కలిపి ఇవి ఎండోటేలియల్ పనితీరును కూడా మెరుగు చేస్తుంది. పసుపులో ఉండే కర్క్యుమీన్ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఇది నరాల పనితీరును మెరుగు చేస్తుంది. రక్తనాళాలను ఉపశమనం కలిగించే గుణం కలిగి ఉంటుంది.రక్తనాళాలు ఉపశమనం కలిగించడానికి నైట్రిక్ ఆక్సైడ్ ఎంతో ముఖ్యం ఇది రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. కొన్ని నివేదికల ప్రకారం ఉసిరిలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు పెంచే గుణం ఉంది. పసుపు నైట్రిక్ ఆక్సైడ్ విడిపోకుండా కాపాడుతుంది. ఈ రెండు కలిపి బ్లడ్ ప్రెషర్ ని అదుపులో ఉంచుతాయి అయితే ఆక్సిటీవ్స్ స్ట్రెస్ రాకుండా కాపాడుకోవాలి. ప్రధానంగా కాలుష్యం, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవటం వల్ల ఫ్రీ రాడికల్ డామేజ్ అవుతుంది. దీంతో పాటుగా వ్యవస్థపై బలమైన ప్రభావం పడుతుంది. ఉసిరి, పసుపు తీసుకోవడం వల్ల ఇది మన గుండెకు ఒక షీల్డ్ ఇలా పనిచేస్తుంది. అర్టెరీ బ్లాక్ కాకుండా కాపాడుతుంది.

# మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?

మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?మధుమేహం ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ముఖ్యమైన అంశం. ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఎలాంటివి తీసుకోవద్దు అన్నదానిపై వారు ప్రత్యేక అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతున్నట్లయితే, మీరు చికెన్ తినాలా అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. అన్నింటికంటే మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా కొన్ని రకాల మాంసాన్ని తీసుకోకుండా ఉండాలని వైద్యులు సలహా ఇస్తారు. కానీ చికెన్ రెడ్ మీట్ కాదు కాబట్టి తినడం సురక్షితమని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. మీరు దీన్ని ఎలా సిద్ధం చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు డయాబెటిస్ డైట్‌లో భాగంగా చికెన్‌ని ఎలా, ఎందుకు తినవచ్చో తెలుసుకోండి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చికెన్ ఎలా ఉపయోగపడుతుంది. తెలుసుకోవలసిన ముఖ్య అంశాలు చికెన్‌లో




లీన్ ప్రోటీన్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. చికెన్ మీ ఆకలిని అరికట్టడంలో సంతృప్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. సరైన పద్ధతిలో ఉడికించినప్పుడు చికెన్ మీ రక్తంలో చక్కెర స్థాయిలు చాలా వేగంగా పెరగకుండా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. చికెన్‌లో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. ఇది బరువు నిర్వహణకు కూడా మద్దతు ఇస్తుంది. ఇది తరచుగా మధుమేహంతో ముడిపడి ఉన్న సమస్య.

# పచ్చి బొప్పాయితో ఈ ప్రాణాంతక వ్యాధికి చెక్ పెట్టొచ్చు తెలుసా?

సాధారణంగా మనం పండిన బొప్పాయి తింటాం. అయితే పచ్చి బొప్పాయితో కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీన్ని సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్స్ స్థాయిలు హఠాత్తుగా పెరుగుతాయి. తద్వారా డెంగీ, మలేరియా త్వరగా తగ్గిపోతుంది. పచ్చి బొప్పాయిలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఏ, విటమిన్ సి, ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. తద్వారా సీజనల్ జబ్బుల నుంచి బయట పడేస్తుంది. ఇందులో పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటుంది. పచ్చి బొప్పాయి మంచి ఎలక్ట్రో లైట్ ని కూడా సమతులం చేస్తుంది. బొప్పాయిలో పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీంట్లో ఇది ప్రోటీన్ విడగొట్టడంలో సహాయం చేస్తుంది. జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిలో ఎక్కువ శాతం ఫైబర్ ఉండటం వల్ల బరువు నిర్వహణలో ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉండటం వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

### జీర్ణ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే ఎంజైమ్ ఉంటుంది. దీని పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఆహారాన్ని విడగొట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిని చాలా రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు చక్కని రెమిడీ.

### బరువు నిర్వహణ..

మీరు బరువు తగ్గాలనుకుంటే పచ్చి బొప్పాయిని సలాడ్ రూపంలో తీసుకోండి. ఇందులో క్యాలరీలు, తక్కువ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కడుపు నిండిన అనుభూతి ఎక్కువ సమయం పాటు కలుగుతుంది. తద్వారా అతిగా తినకుండా ఉంటారు. పచ్చి బొప్పాయి సలాడ్ లేకపోతే సైడ్ డిష్ లో కూడా తినవచ్చు.



### యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ..

పచ్చి బొప్పాయిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ప్రధానంగా విటమిన్ సి ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటుంది. ఈ పచ్చి బొప్పాయి రెగ్యులర్ గా తినడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు ఆర్థరైటీస్ సమస్యలు కూడా మంచి రెమిడీ.

### చర్మ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీంతో చర్మ సాగే గుణం అందిస్తుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపించవు. యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉండటం వల్ల ఆక్సిడేటీవ్ స్ట్రెస్ నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పచ్చి బొప్పాయి సలాడ్ రూపంలో తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది. పచ్చి బొప్పాయిని జ్యూస్ రూపంలో తినవచ్చు. నేరుగా తినలేని వారు సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. ఈ పచ్చి బొప్పాయి అని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఒక పచ్చి బొప్పాయి ముక్క తీసుకొని అందులో టమాటాలు, క్యారెట్, బీన్స్ ఏదైనా సాస్, నిమ్మరసం పిండుకొని కాస్త చక్కెర వేసుకొని తీసుకోవాలి. ఇది రుచికరంగా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యకరం కూడా.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620